PRABHATA SURYA
# ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 22 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 45
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**జగిత్యాల :** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయం ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ,పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.మంగళవారం ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news




# విశాఖలో యోగా.. ప్రపంచ రికార్డు

- విశాఖ వేదికగా గిన్నిస్ రికార్డు
- యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ: ప్రధాని
- యోగాంధ్ర ఒక చరిత్ర : సీఎం చంద్రబాబు
- యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవం:డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్


**సూర్య విశాఖపట్నం**

విశాఖలో శనివారం నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచ రికార్డును సాధించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. విశాఖలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరై యోగసనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ప్రపంచ దేశాలను కలిపింది. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ. గత పదేళ్లలో కోట్ల మంది - మిగతా3లో



## పాక్ గొంతు ఎండాల్సిందే

- పాక్‌కు వెళ్లాల్సిన నీళ్లను రాజస్థాన్‌కు మళ్లిస్తాం
- "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం
- కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం.
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

- భారత్‌లో ఏ ఉగ్రదాడి జరిగినా పాక్ మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏ చర్య తీసుకోవడానికైనా మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాం
- అన్ని సమస్యలపై భారత్‌తో చర్చకు సిద్ధమే
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# ఖజానా ఖాళీ!

### కొత్త సంక్షేమ పథకాల అమలు ఇప్పట్లో సాధ్యం కాదనే చర్చ

- ప్రస్తుత పథకాల అమలుకే నానా కష్టాలు..
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వ వర్గాల్లో చర్చ
- రూపాయి రూపాయి పోగేయాల్సి వస్తున్న వైనం
- నిధుల లేమితోనే రాజీవ్ యువ వికాసం నిలుపుదల?
- పింఛన్ల పెంపులాంటి నిర్ణయాలకూ వెనుకంజ అందుకే..
- ప్రతినెలా ఖజానాకు వచ్చే రాబడిని మించి ఖర్చవుతున్న వైనం
- రాబడి రూ. 16,473 కోట్లు.. ఖర్చు రూ. 17 వేల కోట్లకు పైనే..
- భూముల అమ్మకాలు జరిగితేనే అదనపు ఆదాయం!



**సూర్య హైదరాబాద్**

ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలకే నానా కష్టాలు పడుతూ డబ్బులు సమకూర్చుకుంటున్న నేపథ్యంలో.. ఇక కొత్త సంక్షేమ పథకాల అమలు ఇప్పట్లో సాధ్యం కాదనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది. ఆర్థిక కటకట నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలు నిలిపివేయాలంటూ మౌఖిక ఆదేశాలు జారీ అయ్యాయని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రతి నెలా ఖజానాకు వస్తున్న ఆదాయంతో అనివార్యంగా చేయాల్సిన ఖర్చుల సర్దుబాటు మాత్రమే - మిగతా2లో



## బీఆర్ఎస్‌కు టచ్‌లో ఉన్న ఇంజనీర్లపై నిఘా!

- సర్కారుకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని...
- బీఆర్ఎస్ ముఖ్యనేతలకు సమాచారం ఇస్తున్నారని అనుమానం
- నిఘా విభాగం నివేదించడంతో సర్కారు చర్యలు.. ఏసీబీ దాడులు, విజిలెన్స్ షోకాజ్ నోటీసులతో హడల్
- తమ నేతలే టార్గెట్‌గా ఇంజనీర్లపై చర్యలు తీసుకున్నారన్న బీఆర్ఎస్ వర్గాలు




## ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే

- రాహుల్ గాంధీ డిమాండ్‌ను తిరస్కరించిన ఈసీ
- సీసీటీవీ ఫుటేజీ ఫుటేజ్ ద్వారా ఓటు వేసినవారిని, వేయని వారిని గుర్తించవచ్చు
- ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే


# ఇది కేడీల.. బేడీల రాజ్యం



- ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు.. కోతల రేవంత్‌రెడ్డి
- ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 2 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇవ్వలేదు
- లగచర్ల, గద్వాల జిల్లాలో రైతులకు బేడీలు వేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**సూర్య హైదరాబాద్**

ఇది కేడీల రాజ్యం.. బేడీల రాజ్యం అని, సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు.. కోతల రేవంత్‌రెడ్డి అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 2 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని, వారికి డబ్బులు ఇవ్వకుంటే ఔటర్ రోడ్డును దిగ్బంధిస్తామని హెచ్చరించారు. శనివారం సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో హరీశ్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీతారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి - మిగతా2లో



## ట్యాపింగ్ డేటా ఎవరికి ఇచ్చారు?

- అంత తక్కువ సమయంలో 600కుపైగా ఫోన్లను ఎలా ట్యాప్ చేయగలిగారు?
- ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు నుంచి వివరాలు రాబట్టేందుకు ఆస్కారమున్న అంశాలపై ఆరా
- మరో 15 మంది సాక్షుల వాంగ్మూలాలు నమోదు

# విద్యుత్ శాఖ ఉద్యోగులకు 2% వరకు డీఏ పెంపు

### జనవరి ఒకటి నుంచి అమల్లోకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**సూర్య హైదరాబాద్**

విద్యుత్ రంగంలో దేశానికి తెలంగాణ దిక్సూచిలా పని చేయాలని డిప్యూటీ సీఎం, విద్యుత్‌శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న మొత్తం 71,417 మంది ఉద్యోగులు, పింఛనుదారులకు ప్రయో జనం చేకూరేలా దాదాపు 2% డీఏ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన ప్రకటించారు. ఈ పెంపు గత జనవరి ఒకటి నుంచి అమ ల్లోకి వస్తుందన్నారు. ఈ మేరకు శనివారం ప్రజాభవన్లో విద్యుత్ -మిగతా2లో

# ఖజానా ఖాళీ!

-మొదటిపేజీ తరువాయి

జరుగుతోందని, ఇక ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలకు పెద్ద మొత్తంలో నిధులు అవసరమైనప్పుడు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని గుర్తు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఆసరా పింఛన్లను పెంచి ఎన్నికలకు వెళ్లాలనుకున్నా సాధ్యం కాలేదని, రైతు భరోసా నిధులు జమ చేసేందుకు మాత్రమే వెసులుబాటు దొరికిందని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో అదనపు ఆదాయం కావాలంటే భూముల అమ్మకమే శరణ్యమని స్పష్టం చేస్తున్నాయి.

**ఆదాయం అంతంత మాత్రమే..**

ఖజానా లెక్కలు పరిశీలిస్తే.. రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరిగే పరిస్థితులు కనిపించడం లేదు. ప్రతి నెలా ప్రభుత్వ సొంత రాబడులు రూ.12 వేల కోట్లకు మించడం లేదు. గత రెండేళ్ల గణాంకాలు పరిశీలించినా ఇదే విషయం స్పష్టమవుతోంది. తాజాగా కాగ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. 2025 ఏప్రిల్ నెలలో రూ.10,916 కోట్లు మాత్రమే పన్ను ఆదాయం వచ్చింది. ఇందులో జీఎస్టీ కింద రూ.4 వేల కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.1,126 కోట్లు, అమ్మకపు పన్ను రూపంలో రూ.2,700 కోట్లు, ఎక్సైజ్ ద్వారా రూ.1,300 కోట్లు, కేంద్ర పన్నుల రూపంలో రూ.1,100 కోట్లు వచ్చాయి. వీటితో పాటు అప్పులు, పన్నేతర ఆదాయం, కేంద్రం ఇచ్చే గ్రాంట్లు కలిపినా మొత్తం రాబడులు రూ.16,473 కోట్లు మాత్రమే.

**ప్రతి నెలా ఖర్చు ఇలా..**

ఖర్చుల విషయానికి వస్తే ప్రతి నెలా సగటున రూ.6 వేల కోట్ల వరకు రెవెన్యూ పద్దు కింద ఖర్చు చేయాల్సి వస్తోందని గణాంకాలు చెబుతున్నాయి. దీంతో పాటు రూ.2 వేల కోట్ల వరకు అప్పులకు వడ్డీల కింద, దాదాపు రూ.4 వేల కోట్లు (తాజాగా ప్రకటించిన డీఏతో కలిపి) ఉద్యోగులకు వేతనాల కింద, రూ.1,500 కోట్లు పింఛన్ల కింద, రూ.2,500 కోట్ల వరకు సబ్సిడీల కింద, రూ.1000%–%1500 కోట్లు మూలధన వ్యయం కింద ఖర్చు చేయాల్సి వస్తోంది.

ఇవన్నీ అనివార్యంగా చెల్లించాల్సినవే. ఇవన్నీ కలిపి రూ.17 వేల కోట్లు దాటుతున్నాయి. అయితే ప్రభుత్వ రాబడులు (అప్పులతో కలిపి) ఇంతకంటే తక్కువే ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో కొంచెం అటుఇటుగా ఈ చేత్తో తీసుకుని ఆ చేత్తో ఇచ్చేటట్టే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఉండటం గమనార్హం. కాగా రూపాయి అదనంగా ఖర్చు పెట్టాలన్నా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చెప్పినట్టు కడుపు కట్టుకోవాల్సిందేనని, ఎప్పటికప్పుడు సర్దుబాటుకు మాత్రమే నిధులు సరిపోతున్నాయని, ఏదైనా పథకానికి డబ్బులు కావాలంటే రూపాయి రూపాయి పోగేయాల్సి వస్తోందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి.

**హెచ్ఎండీఏపై ఆశలు..'నియోపోలిస్'పై కన్ను**

ప్రస్తుత పరిస్థితుల్లో భూముల అమ్మకాల ద్వారా మాత్రమే అదనపు ఆదాయం వస్తుందనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో అప్పుడే లోటు రూ.9 వేల కోట్లకు చేరినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి భూముల అమ్మకాల ద్వారా రూ.20 వేల కోట్లు సమకూర్చుకుని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టాలన్న ఆలోచన కార్యరూపం దాల్చకపోవడంతో ఇక, హెచ్ఎండీఏ మీదనే ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నట్టు కనిపిస్తోంది.

ముఖ్యంగా కోకాపేట్ నియోపొలిస్ భూముల అమ్మకాలను త్వరలోనే తెరపైకి తెచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ దాదాపు ఐదు ప్రాంతాల్లో భూముల అమ్మకాలకు అవకాశాలున్నట్టు ప్రభుత్వం అంచనా వేస్తోంది. మరోవైపు 18 హెచ్ఎండీఏ లేఅవుట్లలోని 2,414 ప్లాట్లు, ఉప్పల్ భగాయత్, తుర్కయంజాల్, ఇన్ముల్ నర్వలతో పాటు లేమూరు, కుర్మాల్‌గూడ, బాచుపల్లి, మేడిపల్లి, మోకిల, ప్రతాప సింగారం, బహదూర్‌పల్లి, పెద్ద కంజర్ల తదితర ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు అమ్మడానికి కూడా సర్కారు రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. మొత్తం మీద 18 నెలల కాలంలో కనీసం రూ.12 వేల కోట్లను హెచ్ఎండీఏ భూముల అమ్మకాల ద్వారా రాబట్టుకోవాలని, నియోపోలిస్ భూముల అమ్మకాల ద్వారా మరో రూ.3 వేల కోట్ల వరకు సమకూర్చుకోవాలనే ఆలోచనలో ప్రభుత్వ వర్గాలున్నట్టు సమాచారం.

**ఎన్నికల సమయంలో అలా...**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తి అవగాహన ఉన్నట్లు చెప్పి పలు పథకాలను ప్రకటించిన కాంగ్రెస్ పెద్దలు.. ఇప్పుడు అమలు చేయాల్సి వచ్చేసరికి ఆదాయం పెరిగితే తప్ప అమలు చేయడం సాధ్యం కాదని, అప్పుల కిందే నెలకు రూ.6 వేల కోట్లు చెల్లించాల్సి రావడం వల్ల సంక్షేమ పథకాలకు నిధులు చాలడం లేదని అంటుండంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెన్షన్ల పెంపు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఏడాదిన్నర అయినా అమలు కాకపోగా... రైతుభరోసా కింద ఎకరాకు ఏటా ఇస్తామన్న మొత్తాన్ని రూ.15 వేల నుంచి రూ.12 వేలకు కుదిండాన్ని ప్రతిపక్షాలు ఎత్తిచూపుతున్నాయి. అది కూడా సక్రమంగా చెల్లించలేదని ఆరోపిస్తున్నాయి. అలాగే ఉద్యోగులకు ఐదు డీఏలు చెల్లించాల్సి ఉండగా, రెండింటికి అమోదం తెలిపి.. ఒక డీఏ ఇప్పుడు చెల్లిస్తామని, మరో డీఏ ఆరునెలల తరవాత చెల్లిస్తామని చెప్పడం కూడా ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశమయ్యింది. ఇక వేతన సవరణ ఊసే ప్రభుత్వం ఎత్తడం లేదని ఉద్యోగులు వాపోతుండగా.. ఆదాయం పెరిగితే తప్ప ఏమీ చేయలేని పరిస్థితి ఉందంటూ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**పెరుగుతున్న బడ్జెట్ అంతరం**

ప్రస్తుత (2025%–%26) ఆర్థిక సంవత్సరానికి దాదాపు రూ.3.05 లక్షల కోట్ల బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. అంటే సగటున నెలకు రూ.25 వేల కోట్లు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. కానీ మొదటి రెండు నెలల ఆదాయ గణాంకాలను పరిశీలిస్తే అది రూ.16,500 కోట్లు దాటలేదు. అంటే రాష్ట్ర ప్రభుత్వ అంచనాలకు, వాస్తవ రాబడులకు మధ్య దాదాపు రూ.8,500 కోట్ల మేర తేడా వస్తోందన్న మాట. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఇది ఎక్కువే. 2024%–%25లో ప్రతిపాదించిన బడ్జెట్ ప్రకారం ప్రతినెలా సగటున రూ 23,500 కోట్ల వరకు సమకూర్చుకోవాలి. కానీ సగటున రూ.17 వేల కోట్ల నుంచి రూ.18 వేల కోట్ల వరకే రాబడులు వచ్చాయి. అంటే ప్రతినెలా సుమారు రూ.6 వేల కోట్లు తక్కువ వచ్చింది. ఇప్పుడు ఆ తేడా ఏకంగా రూ.8,500 కోట్లకు చేరడం గమనార్హం.

# బీఆర్ఎస్‌కు టచ్‌లో ఉన్న ఇంజనీర్లపై నిఘా!

హైదరాబాద్

నీటిపారుదల శాఖలో పలువురు ఇంజనీర్లు గత సర్కారులోని పెద్దలతో ఇంకా టచ్‌లోనే ఉంటున్నారని ప్రభుత్వం అనుమానిస్తోంది. సర్కారు తీసుకునే ప్రతీ నిర్ణయంపై వారికి వెంటనే సమాచారం చేరవేస్తున్నారని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు. అలాంటి ఇంజనీర్లపై నిఘా పెట్టా లని ఆదేశాలిచ్చినట్లు చెబుతున్నారు. అందులో భాగంగానే ఇటీవల ఏసీబీ దాడులు కూడా జరిగినట్లు నీటిపారుదల శాఖలో ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నేతలతో సన్నిహితంగా ఉన్నారని భావిస్తున్న వారిని కీలక స్థానాల నుంచి తప్పించాలని ఆదేశించినట్లు, ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన వారిపైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు అధికారవర్గాల సమాచారం. కాళేశ్వరం పరిధిలోని నిర్మాణాల్లో అవకతవకలు జరిగినట్లు భావిస్తున్న వాటిపై పూర్తిస్థాయిలో విచారణ చేయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా ఆ వర్గాలు చెబుతున్నాయి. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా విజిలెన్స్ అధికారులు నీటిపారుదల శాఖలోని ఇంజనీర్లకు ఇటీవల నోటీసులు జారీ చేసిన అంశాన్ని గుర్తు చేస్తున్నారు. కాళేశ్వరంలో భారీ అవినీతి జరిగిందంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలు ఏసీబీ దాడుల్లో పట్టుపడుతున్న ఇంజనీర్లు వందల కోట్ల మేర అక్రమ ఆస్తులను అందుకు ఉదాహరణగా చూపుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్దపీట వేసింది. దీనితో ఆ పార్టీ ముఖ్యనేతలతో కొందరు ఇంజనీర్లకు సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ అనుమానాలను ధ్రువీకరిస్తూ ఇటీవల ప్రభుత్వానికి నిఘా వర్గాలు నివేదిక ఇచ్చినట్లు సమాచారం. దీని మేరకు కొందరు ఇంజనీర్లపై అవినీతి నిరోధక విభాగం (ఏసీబీ)తో దాడులు జరిపించడంతోపాటు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సిఫారసుల ఆధారంగా మరికొందరిపై చర్యలకు శ్రీకారం చుట్టారని చర్చ జరుగుతోంది. విజిలెన్స్ సిఫారసుల ఆధారంగా ఏకంగా 38 మంది ఇంజనీర్లు, మాజీ ఇంజనీర్లకు షోకాజ్ నోటీసులు జారీకావడం శాఖలో ప్రకంపనలు సృష్టించింది.

**సర్కారుకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారనీ...**

ఏసీబీ కాళేశ్వరం ప్రాజెక్టు గజ్వేల్ ఈఎన్‌సీతోపాటు కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్) మేనేజింగ్ డైరెక్టర్‌గా రెండు హోదాల్లో కీలకంగా కొనసాగిన బి.హరిరామ్‌ను తొలుత ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో గత ఏప్రిల్ 26న అరెస్టు చేసింది. అలాగే, వేరే చోటికి బదిలీ చేసినా ఏడాదికాలంగా ఎస్సారెస్పీ డివిజన్%–%8 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కొనసాగుతున్న నూనె శ్రీధర్‌ను సైతం ఏసీబీ ఈ నెల 11న అరెస్టు చేసింది. తెలంగాణ ఇరిగేషన్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడైనప్పటికీ ప్రభుత్వం ఆయన్ను ఏసీబీ కేసులో అరెస్టు చేయడం గమనార్హం. ప్రభుత్వం మారినా బీఆర్ఎస్ ముఖ్యులతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నట్టు నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదించడంతోనే వీరిపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించినట్టు సమాచారం.

సాగునీటి రంగంలో గత ప్రభుత్వ నిర్ణయాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా తప్పుబడుతుండగా, కొందరు అధికారులు గత ప్రభుత్వ నిర్ణయాలను సమర్థిస్తూ రావడం ప్రభుత్వ పెద్దల దృష్టికి వచ్చింది. ప్రభుత్వ కార్యాలయంలో ఉండాల్సిన ఫైళ్ల కాపీలు ప్రతిపక్ష నేతలకు వెళ్లడంతోనే ప్రభుత్వం సీరియస్ అయినట్టు సమాచారం.

**నివేదిక రెండు నెలలు కోల్డ్ స్టోరేజీలో..**

కాళేశ్వరం బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకతలపై విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావును విచారించింది. వీరిని కమిషన్ ప్రశ్నించనున్నట్లు సమాచారం రాగానే ప్రభుత్వం వ్యూహాత్మకంగా కొందరు ఇంజనీర్లపై ఏసీబీ దాడులు చేయించినట్టు బీఆర్ఎస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. మేడిగడ్డ బరాజ్ నిర్మాణంలో 38 మంది ఇంజనీర్లు అవకతవకలకు పాల్పడినట్టు విజిలెన్స్ విభాగం గుర్తించిందని, వీరిపై చర్యలు తీసుకోవాలంటూ గత మార్చి 18న విజిలెన్స్ కమిషన్ సిఫారసు చేసింది. రెండు నెలల పాటు కోల్డ్ స్టోరేజీలో ఉన్న ఈ సిఫారసుల లేఖను సరిగ్గా కేసీఆర్ విచారణ కమిషన్ ఎదుట హాజరు కావడానికి ముందు ప్రభుత్వం బయటపెట్టినట్టు బీఆర్ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి. కమిషన్ సమన్ల ప్రకారం ఈ నెల 5న కేసీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉండగా, 2న విజిలెన్స్ కమిషన్ లేఖను ప్రభుత్వం మీడియాకు లీక్ చేసినట్టు గుర్తు చేస్తున్నారు.

## ఇది కేడీల.. బేడీల రాజ్యం

-మొదటిపేజీ తరువాయి

తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మట్లాడుతూ.. లగచర్ల, గద్వాల జిల్లాలో రైతులకు బేడీలు వేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి మిల్లెట్‌లకు, పప్పులకు తేడా తెలియదని, దేవుడు తనను పొడుగుగా ఆయనను పొట్టిగా పుట్టించారని వ్యాఖ్యానించారు. మరోవైపు.. తెలంగాణలో గత కేసీఆర్ ప్రభుత్వ అవిశ్రాంత కృషి కారణంగా వైద్య సీట్లు అసాధారణంగా పెరిగాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 410మార్కులొస్తే కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీటు కథనాన్ని తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

## ట్యాపింగ్ డేటా ఎవరికి ఇచ్చారు?

హైదరాబాద్/షాద్‌నగర్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో ఏ2గా ఉన్న ప్రణీత్‌రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) శనివారం మరోసారి విచారించింది. అప్పట్లో ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని ప్రణీత్‌రావు గత విచారణలో అధికారులకు వెల్లడించారు. ఈ వివరాల ఆధారంగానే సిట్ అధికారులు ప్రభాకర్‌రావును కీలక అంశాలపై ప్రశ్నించారు. అందులో ప్రభాకర్‌రావు చెప్పిన అంశాల ఆధారంగా మళ్లీ ప్రణీత్‌రావును సిట్ బృందం ప్రశ్నించింది. న్యాయ నిపుణుల సలహా మేరకు అధికారులు ప్రత్యేక ప్రశ్నావళి సిద్ధం చేసి సమాధానాలు తీసుకున్నారు. ముఖ్యంగా దర్యాప్తులో కీలకమైన, ప్రభాకర్‌రావు నుంచి వివరాలు రాబట్టేందుకు ఆస్కారమున్న అంశాలపై వీలైనంత ఎక్కువ సమాచారం రాబట్టేందుకు ప్రయత్నం చేశారు. 'అంత తక్కువ సమయంలో 600కుపైగా ఫోన్లు ఎలా ట్యాప్ చేయగలిగారు? ప్రముఖ రాజకీయ నాయకుల ఫోన్ నంబర్లను సైతం మావోయిస్టు సానుభూతిపరులుగా ఎందుకు చూపించారు? ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారమంతా ఎవరెవరికి, ఏయే పద్ధతుల్లో అందజేశారు?' అనే అంశాలపై లోతుగా ప్రశ్నించారు. ఇక ఆర్థికపరమైన వివరాలనూ అధికారులు రాబట్టినట్టు తెలిసింది. మొత్తంగా 5వ సారి విచారణకు హాజరైన ప్రణీత్‌రావును సిట్ అధికారులు 5 గంటల పాటు ప్రశ్నించారు. మరోవైపు సుమారు 15 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల నుంచి అధికారులు శనివారం వాంగ్మూలాలు తీసుకున్నారు. వారి ఫోన్లు ట్యాప్ అయినప్పుడు ఎక్కడున్నారు? ఏం చేశారు? ఫోన్ ట్యాప్ అయినట్టు సందేహం వచ్చిందా? మీరు ఫోన్‌లో మాట్లాడిన అంశాల్ని వేరే ఎవరైనా గుర్తించినట్టు తెలిసిందా? ఆర్థికంగా, ఇతరత్రా ఏదైనా నష్టం జరిగిందా? అనే వివరాలను సేకరించారు.

**రేపు సిట్ ముందుకు ప్రభాకర్‌రావు**

ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును సిట్ అధికారులు సోమవారం మరోసారి విచారించనున్నారు. ప్రణీత్‌రావు ఇచ్చిన సమాచారం, ఇతర వివరాల ఆధారంగా ప్రభాకర్‌రావును ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నారు. ఇక రివ్యూ కమిటీ ఆమోదం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను పనిచేసినట్టు ప్రభాకర్‌రావు గత విచారణల చెప్పడంతో.. సిట్ అధికారులు నాటి రివ్యూ కమిటీలోని ఉన్నతాధికారుల నుంచి కొంత సమాచారం సేకరించారు. ఈ సమాచారాన్ని ప్రభాకర్‌రావు ముందుపెట్టి.. పూర్తి వివరాలు బయటపెట్టించేందుకు ప్రయత్నించనున్నారు.

**వచ్చే వారం ప్రముఖుల వాంగ్మూలం నమోదు!**

కేంద్ర మంత్రి బండి సంజయ్ సహా పలువురు రాజకీయ నాయకులు, ప్రస్తుత, మాజీ పోలీసు అధికారులు, ఇతర ప్రముఖుల నుంచి వాంగ్మూలాలు సేకరించేందుకు సిట్ సిద్ధమైంది. వచ్చే వారం విడతల వారీగా ఈ ప్రక్రియ చేపట్టనుంది. ఫోన్ ట్యాప్ అయిన షాద్‌నగర్‌లోని ఫరూఖ్‌నగర్ కాంగ్రెస్ నేత జమ్రుద్‌ఖాన్, 10 వార్డు మాజీ కౌన్సెలర్ శ్రావణి, కాంగ్రెస్ పార్టీ కొందుర్గు మండల శాఖ అధ్యక్షుడు ఏ.కృష్ణారెడ్డిలకు వాంగ్మూలం కోసం సిట్ నుంచి పిలుపువచ్చింది. మొత్తంగా సిట్ ఇప్పటివరకు దాదాపు 400 మంది ట్యాపింగ్ బాధితుల నుంచి వాంగ్మూలాలు సేకరించినట్టు సమాచారం.

## విద్యుత్ శాఖ ఉద్యోగులకు 2% వరకు డీఏ పెంపు

-మొదటిపేజీ తరువాయి



ఉద్యోగ సంఘాల నేతలకు డీఏ పెంపు ఉత్తర్వుల ప్రతిని ఆయన అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఆర్టిజన్లకు కూడా డీఏ పెంపు వర్తిస్తుందన్నారు. ఇప్పటివరకు 14.074 శాతం ఉన్న డీఏను 16.018 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ పెంపుతో విద్యుత్ సంస్థలపై ప్రతి నెలా రూ.11.193 కోట్ల అదనపు భారం పడుతుందని చెప్పారు. "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఏడాది మార్చిలో రోజువారీ గరిష్ఠ విద్యుత్ డిమాండు 17,162 మెగావాట్లకు పెరిగింది. ఇది గత ప్రభుత్వ కాలంతో పోలిస్తే 2 వేల మెగావాట్లు అదనం. రాష్ట్రంలో 2029–30 నాటికి రోజువారీ డిమాండు 26,299, 2034–35 నాటికి 33,773 మెగావాట్లకు చేరుతుందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నివేదిక ఇచ్చింది. దీనికి అనుగుణంగా ఉత్పత్తి, సరఫరాకు అంచనాలు సిద్ధం చేస్తున్నాం. 2029–30 నాటికి 20 వేల మెగావాట్ల హరిత ఇంధన ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నాం" అని భట్టి వెల్లడించారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, విద్యుత్ ఇంజనీర్స్ సంఘాల నాయకులు రత్నాకర్, శివాజీ, సాయిబాబు, శ్రీధర్, బీసీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ ఆ 13,000 రూపాయల్లోనే!

దిగువ మధ్యతరగతి సగటు ఆదాయం రూ.33 వేలు వచ్చేదే అరకొర. పొదుపుగా వాడుకోవాలి. అందులోనే దాచుకోవాలి. అనుకోని ఖర్చులు ఎదురైతే ఎలా అని వెంటాడే ఆలోచనలు.. ఇదీ పైసా పైసా లెక్కబెట్టే ఓ సగటు దిగువ మధ్య తరగతి 'జీవి'తం. దేశంలో దిగువ మధ్య తరగతికి చెందిన వ్యక్తుల సగటు ఆదాయం నెలకు రూ. 33,000. ఖర్చులు రూ. 20,000 వరకు ఉంటున్నాయి. మిగిలిన రూ.13 వేలల్లోనే వారి కలలు, ఆకాంక్షలు, నిర్ణయాలు అన్నీ ముడిపడి ఉంటున్నాయని 'హోమ్ క్రెడిట్' సంస్థ నివేదిక చెబుతోంది. గతేడాదితో పోలిస్తే ఆయా విభాగాల్లో నెలవారీ సగటు వ్యయాలూ పెరిగాయని వెల్లడించింది.

దేశవ్యాప్తంగా 1.8 కోట్ల మంది కస్టమర్లున్న బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ 'హోమ్ క్రెడిట్ ఇండియా' విడుదల చేసిన 'ద గ్రేట్ ఇండియన్ వాలెట్%–%2025' నివేదిక ప్రకారం నెలవారీ వ్యయాలు పోను తమ ఆదాయంలో కొంత మొత్తాన్ని పొదుపు చేస్తున్న వారు 50% మంది మాత్రమే. ఖర్చులతోనూ వెళ్లదీస్తూ, ఆదా చేయలేకపోతున్నవారు 38% మంది ఉన్నారు. 12% మంది నెలవారీ అవసరాల కోసం అప్పు చేస్తున్నారు. ప్రాంతాలు, తరాల వారీగా ఆదాయాల్లో వ్యత్యాసం, కొనుగోళ్ల తీరు వేరుగా ఉందని ఈ నివేదిక తెలిపింది.

**ఆదాయం రూ.5 లక్షలలోపు..**

వార్షికాదాయం రూ.5 లక్షలలోపు ఉన్న కుటుంబాల ఆదాయాలు, ఖర్చులు, పొదుపుల ఆధారంగా 17 నగరాలలోని 18%–%55 ఏళ్ల వయసున్న వ్యక్తుల నుంచి సేకరించిన సమాచారంతో ఈ నివేదిక రూపొందించారు. వీరిలో పురుషులు 84%, స్త్రీలు 16% ఉన్నారు. జెన్ %–%జడ్ (13%–%28 ఏళ్లు) 19%, మిలీనియల్స్ (29%–%44 ఏళ్లు) 53, జెన్ %–%ఎక్స్ (44%–%59 ఏళ్లు) 28% ఉన్నారు. సర్వేలో పాల్గొన్నవారిలో కార్మికులు 42 %, వ్యాపారులు 29, వేతన జీవులు 22, స్వయం ఉపాధి పొందుతున్నవారు 7% ఉన్నారు.

**పొదుపులో జెన్ -జడ్**

జెన్ %–%జడ్ తరంలో అత్యధికంగా 56% మంది పొదుపు చేస్తుండడం ఆసక్తి కలిగిస్తోంది. మిలీనియల్స్‌లో ఇది 53%. వీరితో పోలిస్తే జెన్ %–%ఎక్స్‌లో తక్కువగా 41% మంది మాత్రమే సేవింగ్స్‌కు మొగ్గు చూపుతున్నారు. వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచన ఉన్నవారిలో జెన్ %–%జడ్ తరం నుంచి 33% ఉన్నారు. లక్ష్యాలను చేరుకోవడానికి ఆర్థిక మార్గదర్శకులు కావాలని 58% మంది భావిస్తున్నారు. జెన్ %–%జడ్ విషయంలో ఈ సంఖ్య 65%, మిలీనియల్స్‌లో 59% ఉన్నారు. ఇక భారత్‌లో దక్షిణాది రాష్ట్రాలు అత్యధిక సగటు ఆదాయం రూ.38,600 నమోదు చేయగా, ఉత్తరాది, తూర్పున ఇది సగటున రూ.30,300గా ఉంది. బెంగళూరు రూ.45,700 తో తొలి స్థానంలో నిలిచింది. రూ.39,200తో హైదరాబాద్, రూ.35,800 తో ముంబై ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

**ఆకాంక్షలతోపాటు ఆందోళనలు..**

వచ్చే అయిదేళ్లలో వ్యాపారం ప్రారంభించడం, విస్తరించాలని 23% మంది లక్ష్యంగా చేసుకున్నారు. ఇల్లు కొనుక్కోవాలని 23% ఆకాంక్షించారు. పిల్లల విద్యకు పొదుపు చేయాలని 15% మంది, రుణాల చెల్లింపు 11%, కారు కొనుగోలు 11%, విదేశీ టూర్ వెళ్లాలని 7% మంది భావిస్తున్నారు. దాదాపు 60% మంది తమ ఆర్థిక భవిష్యత్తు గురించి ఆందోళనగా ఉన్నారు. పిల్లల చదువులకు ఖర్చులు సరిపోవడం లేదని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే తగినంత పొదుపు లేదని, రుణాలు తిరిగి చెల్లించలేకపోతున్నామని, ఉద్యోగం లేదా ఆదాయ వనరు కోల్పోయామని, పదవీ విరమణకు సరిపడా డబ్బు లేవని ఆవేదన చెందుతున్నారు.

**దుకాణాలకు వెళ్లి..**

దుస్తులు, ఫ్యాషన్ , మొబైల్ ఫోన్ ్స, గృహోపకరణాలు, సరుకులు, మందులు.. ఈ విభాగాల్లో కస్టమర్లు ప్రత్యక్షంగా దుకాణాలకు వెళ్లి కొనుగోలు చేసేందుకే మొగ్గు చూపుతున్నారు. మొత్తం కొనుగోళ్లలో ఏకంగా 83%–%85% ఆఫ్‌లైన్ లోనే నమోదు కావడం గమనార్హం. బస్సు, రైలు టికెట్ బుకింగ్స్, ఫుడ్ ఆర్డర్స్‌లో ఆఫ్‌లైన్ వాటా 58%–%59%గా ఉంది. రుణాల చెల్లింపుల్లో 50%, బిల్ పేమెంట్స్‌లో 54% ఆన్‌లైన్‌లోనే చేస్తున్నారు.

**రూ.20వేల వరకు ఖర్చులకే సరిపోతోంది**

పొదుపు చేయగలుగుతున్న వారు 50% మంది

భారీగా పెరిగిన పిల్లల చదువు వ్యయం

గతేడాదితో పోలిస్తే 34% పెరుగుదల

దుకాణాలకు వెళ్లి కొంటున్నారు

'ద గ్రేట్ ఇండియన్ వాలెట్%–%2025' నివేదిక

కొనుగోళ్లలో సుమారు 85% ఆఫ్‌లైన్ లోనే

# విశాఖలో యోగా.. ప్రపంచ రికార్డు

-మొదటిపేజీ తరువాయి

జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైంది. యోగాంధ్ర ద్వారా చరిత్ర సృష్టించాం. యోగాంధ్రలో పాల్గొనేందుకు దాదాపు 3.3 లక్షల మంది వచ్చారు. తొలిసారి రెండు గిన్నిస్ రికార్డులు సృష్టించాం. రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కోసం 2.45 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 లక్షల మందికి సర్టిఫికెట్లు ఇవ్వాలని అనుకుంటే.. ఇప్పుడు 1.80 కోట్ల మందికి సరిఫికెట్లు ఇవ్వాల్సి వస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రపంచ యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవం. యోగా విశిష్టతను రుగ్వేదం చెబితే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశ్వవ్యాప్తం చేశారు. రుగ్వేదం యోగా విశిష్టతను, గొప్పదనాన్ని చెబితే దానిని ప్రధాని నరేంద్ర మోదీ




విశ్వవ్యాప్తం చేశారన్నారు యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసు కోవాలని, విశ్వ నరుడు నరేంద్ర మోదీ పిలుపు మేరకు యోగా దినోత్సవాన్ని "యోగా ఒకే భూమి ఒకే ఆరోగ్యం అనే థీమ్ ను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. సనాతన ధర్మం తాలూకు విశిష్టతను యోగా ద్వారా ఖండాంతరాలకు చేర్చిన ఘనత నరేంద్ర మోదీదే. యోగా సాధకులు ఎంతటి దఢ చిత్తాన్ని కలిగి ఉంటారో ఒత్తిడి జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడ తారో అన్నదానికి మోదీ నిలువెత్తు ఉదాహరణ యోగా డే విషయమై మోదీ ప్రతిపాదన కు 177 దేశాలు ఆమోదం తెలిపాయి.

**విశాఖ వేదికగా గిన్నిస్ రికార్డు**

విశాఖ వేదికగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. ఈ విశిష్ట కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీతోపాటు గౌరవ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఈ కార్య క్రమానికి లక్షలాది మంది ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు,పాఠశాల విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్రీడాకారులు, యోగా సంఘాలు, నౌకాదళం, కోస్ట్ గార్డు సభ్యులు,పారిశ్రామిక వేత్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వీరంతా విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు దాదాపు మూడు లక్షల మంది ప్రజలు సామూహిక యోగా ప్రదర్శనలు చేశారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దాదాపు 2 లక్షల మంది ఆసనాలు వేశారు. సముద్రంలో యుద్ధ నౌకలపై నేవీ సిబ్బంది, వారి కుటుంబాలు వేసిన యోగసనాలు అందరినీ ఆకర్షించాయి. అంతకు ముందు ప్రధాని మోదీ యోగా స్మారక పోస్టల్ స్టాంప్ విడుదల చేశారు.

# పాక్ గొంతు ఎండాల్సిందే

**ఇంటర్నెట్ డెస్క్:** సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఈ ఒప్పందం నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని ఆయన మండిపడ్డారు. ఇన్నాళ్లూ దాయాది అన్యాయంగా నీళ్లు అందుకుందని, ఇకపై నీటి కొరతతో అల్లాడిపోవాల్సిందేనని దుయ్యబట్టారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా ఈ ఒప్పందం నిలిపివేత గురించి ప్రస్తావించారు. "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం. కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే విషయాన్ని పొందుపరిచారు. కానీ, ఒకసారి దీన్ని ఉల్లంఘిస్తే రక్షించడానికి ఇంకేమీ ఉండదు" అని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. "భారత్‌కు హక్కుగా లభించిన నీటిని సమర్థంగా వినియోగిస్తాం. కెనాల్‌ను నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే నీటిని రాజస్థాన్‌కు మళ్లిస్తాం. ఇన్నాళ్లూ పాక్ అన్యాయంగా నీటిని అందుకుంది. ఇకపై ఆ దేశం గొంతు ఎండాల్సిందే" అని అమిత్ షా దుయ్యబట్టారు.



1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయితే, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో దీని అమలును భారత్ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాన్‌ను ఎండబెట్టే అవకాశాలున్నాయి. ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా సింధూ జలాలపైనే ఆధారపడింది. అక్కడ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభించేదే. పాకిస్థాన్ జీడీపీలో 25శాతం ఈ నదుల నుంచే లభిస్తోందంటే.. భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు..!

**మహిళా రిజర్వేషన్లతోనే 2029 ఎన్నికలు..**

ఈసందర్భంగా నియోజకవర్గాల పునర్విభజన, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు తదితర అంశాలపై అమిత్ షా స్పందించారు. "నియోజకవర్గాల పునర్విభజనపై ఫిర్యాదు చేసేందుకు ఎవరి వద్దా ఎలాంటి కారణాలు లేవు. అన్ని అంశాలను సమతుల్యంగా పరిగణనలోకి తీసుకునే దాన్ని చేపట్టబోతున్నాం. ఎవరూ అసంతృప్తికి గురికారు. 2026లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందునే డీఎంకే.. ఈ అంశాన్ని వ్యతిరేకిస్తోంది" అని హోంమంత్రి అన్నారు. ఇక, 2029లో జరిగే లోక్‌సభ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహిస్తామని తెలిపారు. లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

# ఇజ్రాయెల్, ఇరాన్ సంఘర్షణపై కేంద్రం మౌనం తగదు

**ఢిల్లీ:** ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధంపై భారత్ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తప్పుబట్టారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ మౌనం దౌత్య వైఫల్యంలా కన్పిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి భారత దేశ నైతిక, వ్యూహాత్మక సంప్రదాయం నుంచి దూరంగా జరిగినట్లుగా కనిపిస్తోందని అన్నారు. టెహ్రాన్‌పై, టెల్ అవీవ్ చేస్తున్న దాడులు చట్టవిరుద్ధమైనవిగా.. సార్వభౌమాధికార ఉల్లంఘనగా అభివర్ణించారు. ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడుల వల్ల ప్రాంతీయంగా, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయని సోనియా పేర్కొన్నారు. ఈ ఘర్షణలు అస్థిరతను మరింత తీవ్రతరం చేయడం వల్ల మరిన్ని సంఘర్షణలకు బీజాలు వేస్తాయన్నారు. ఇరాన్, అమెరికాల మధ్య అణు చర్చలకు మార్గం సుగమం అవుతున్న సమయంలో టెల్ అవీవ్ ఒక్కసారిగా టెహ్రాన్‌లోని అణుస్థావరాలపై దాడులకు దిగడం సరైన చర్య కాదని సోనియా అభిప్రాయం వ్యక్తంచేశారు. మరోవైపు ఇజ్రాయెల్ చేస్తున్న మారణహోమంలో గాజాలో 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు



కోల్పోయారన్నారు. ప్రస్తుతం గాజా కరవు అంచున ఉండడంతో అక్కడ మిగిలిఉన్న ప్రజలు తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. గాజాలో జరిగిన విధ్వంసం మళ్లీ ఇరాన్‌లో పునరావృతం అవకుండా మరింత ఆలస్యం అవ్వకముందే భారత్ కల్పించుకోవాలని అన్నారు. ఆ నీళ్లను మళ్లిస్తాం.. పాక్ గొంతు ఎండాల్సిందే: అమిత్ షా

భారత్‌కు ఇరాన్-ఇజ్రాయెల్‌లతో దీర్ఘకాలిక దౌత్య సంబంధాలు ఉన్నాయని సోనియా అన్నారు. ఇటీవల కాలంలో న్యూఢిల్లీ, టెల్అవీవ్ మధ్య రక్షణ, వాణిజ్యం, నిఘా సహకారాన్ని విస్తరించినప్పటికీ.. టెహ్రాన్‌తో లోతైన చారిత్రక, నాగరిక, వ్యూహాత్మక సంబంధాలను కూడా కొనసాగిస్తోందని ఆమె పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, యుద్ధ నివారణ విషయంలో ఇరుదేశాలు చర్చలు జరపడానికి భారత్ తనవంతు చర్యలు తీసుకోవాలని సోనియా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయంలో శుక్రవారం ఇరాన్ దౌత్యవేత్త మొహమ్మద్ జావాద్ హొస్సేనీ మాట్లాడుతూ..తమపై ఇజ్రాయెల్ చేపడుతున్న దురాక్రమణను బహిరంగంగా ఖండించాలని భారత్ సహా ప్రపంచ దేశాలను కోరారు. ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ.. తమ దేశంలోని కీలక ప్రాంతాలను ధ్వంసం చేస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో సోనియా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే

**న్యూఢిల్లీ:** మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లలోని ఫుటేజ్ విడుదల చేయాలన్న డిమాండ్‌ను కేంద్ర ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఓటర్ల గోప్యతా హక్కును పరిగణనలోకి తీసుకోవడంతో పాటు చట్టపరమైన ఆటంకాల కారణంగా వాటిని బహిరంగపర్చలేమని తేల్చి చెప్పింది.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సీసీ ఫుటేజీలు బహిరంగపర్చాలని ప్రతిపక్షాల డిమాండ్లు చేస్తున్న సంగతి తెలిసిందే. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పదే పదే డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అయితే ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి.

**ఈసీ వర్గాలు ఏం చెప్పాయంటే..**

ఓటర్ల గోప్యత: సీసీటీవీ ఫుటేజీ ఫుటేజ్ ద్వారా ఓటు వేసినవారిని, వేయని వారిని గుర్తించవచ్చు. తద్వారా వాళ్లపై వివక్ష లేదంటే బెదిరింపులకు పాల్పవచ్చు.

చట్టపరమైన పరిమితులు: ఈ ఫుటేజ్‌ను బయట పెట్టడం ద్వారా.. ప్రజాప్రతినిధుల చట్టం ఉల్లంఘన అవుతుంది. పైగా ఓటు వేయడం.. ఓటు వేయకపోవడం వ్యక్తిగత హక్కు అని సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చింది.

అంతర్గత వినియోగం మాత్రమే: ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే. ఒకవేళ కోర్టు ఆదేశిస్తే మాత్రమే వాటిని పంచుతాం.

ఫుటేజ్ తొలగింపు: ఎన్నికల ఫలితాలపై 45 రోజుల్లోగా కోర్టులో పిటిషన్ దాఖలు కాకపోతే, ఆ తర్వాత వీడియో ఫుటేజ్‌ను తొలగించడం సాధారణ ప్రక్రియనే అని ఈసీ తెలిపింది




కిందటి ఏడాది మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మయూతీ కూటమి ఘన విజయం సాధించింది. అయితే.. ఆ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని విపక్షాలు ఆరోపిస్తూ వస్తున్నాయి. అయితే ఆ ఆరోపణల్లో వాస్తవం లేదని ఈసీ పదే పదే చెబుతూ వస్తోంది.

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ మధ్యే 2024 లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర సహా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం కన్సాలిడేటెడ్, డిజిటల్ ఓటర్ రోల్స్‌ను ప్రచురించాలంటూ ఎన్నికల సంఘాన్ని కోరారు. అలాగే, మహారాష్ట్రలో ఎన్నికల రోజు సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ బూత్‌లలో రికార్డ్ అయిన అన్ని %జజుఎ% ఫుటేజ్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఈసీ తాజాగా చేసిన ప్రకటనపై రాహుల్ గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికల ఫిక్సింగ్ అని.. ప్రజాస్వామ్యానికి ఇదొక విషమని పేర్కొంటూ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు.

## ఆపరేషన్ సింధు.. భారత్‌కు 290 మంది భారతీయులు.. స్వాగతం పలికిన విదేశాంగ శాఖ..!



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌లో ఉన్న భారతీయులను సురక్షితంగా దేశానికి తిరిగి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఆపరేషన్ సింధు చేపట్టి భారతీయులను ఇరాన్ నుంచి తరలిస్తున్నది. ఇప్పటి వరకు 517 మంది భారత పౌరులను సురక్షితంగా తరలించినట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. ఇందులో విద్యార్థులతో పాటు ఇతర పౌరులు ఉన్నారని పేర్కొంది. శు క్రవారం రాత్రి 11.30 గంటలకు ఇరాన్ నుంచి 290 మంది భారతీయులతో కూడిన విమానం ఢిల్లీకి చేరిందని విదేశాంగశాఖ ప్రతినిధి రణదీర్ జైస్వాల్ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. ఇందులో పెద్ద సంఖ్యలో విద్యార్థులతో పాటు ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లిన వారు, మహిళలు ఉన్నారు. వారికి విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి (సీపీవీ-వోఐఏ) అరుణ్ ఛటర్జీ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇరాన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆపరేషన్ సింధుకు సహకారం అందించారని.. ఈ కార్యక్రమంలో ఇకపై కొనసాగుతుందని పేర్కొన్నారు. శనివారం ఉదయం తుర్కెమేనిస్తాన్ రాజధాని అష్గాబాత్ నుంచి మరొక విమానం ఢిల్లీకి చేరుకుంది. ఈ విమానంతో ఆపరేషన్ సింధు కింద భారతదేశానికి తిరిగి వచ్చిన మొత్తం పౌరుల సంఖ్య 517 కి చేరుకుంది. అవసరాన్ని బట్టి ఈ ఆపరేషన్ కొనసాగుతుందని.. ఇరాన్‌లో చిక్కుకుపోయిన ప్రతి పౌరుడికి సహాయం అందించనున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. గురువారం మొదటి దశలో 110 మంది పౌరులతో కూడిన విమానం భారత్‌కు చేరిన విషయం తెలిసిందే. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు తీవ్రంగానే ఉన్నాయని.. ఈ క్రమంలో భారత ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకుందని.. పౌరుల భద్రతకు పెద్దపీట వేసి భారతీయులను సురక్షితంగా తీసుకువచ్చేందుకు 'ఆపరేషన్ సింధు' మిషన్ చేపట్టినట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. ఇరాన్ నుంచి పౌరులను తరలించడం సవాల్‌తో కూడుకున్న పని అని.. దీన్ని భారత ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించిందని చెప్పింది.

## మహిళలకు పెన్షన్ పెంపు.. జూలై నుంచే అమలు




బీహార్‌లో మహిళలకు సామాజిక పెన్షన్‌ను పెంచారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి సర్కారు పెన్షన్‌ల పెంపు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రూ.400 గా ఉన్న పెన్షన్‌ను ఇప్పుడు రూ.1100 లకు పెంచారు. పెరిగిన పెన్షన్ జూలై నెల నుంచే అమలులోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సామాజిక భద్రతా పెన్షన్ పథకం కింద వృద్ధ మహిళలు, వికలాంగ మహిళలు, వితంతు మహిళలకు నెలనెలా ఇచ్చే పెన్షన్‌ను రూ.400 నుంచి రూ.1100 కు పెంచుతున్నామని తెలియజేస్తున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని నితీశ్‌కుమార్ పేర్కొన్నారు. అర్హులందరూ జూలై నుంచే పెరిగిన పెన్షన్ అందుకుంటారని సీఎం తెలిపారు. అర్హులందరి బ్యాంకు ఖాతాల్లో జూలై 10న పెన్షన్ డబ్బులు పడుతాయని తాను హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు. ఈ పెన్షన్‌ల పెంపుతో రాష్ట్రంలోని 1,09,69,255 మంది లబ్ధిదారులకు మేలు జరుగనుందని సీఎం నితీశ్ కుమార్ వెల్లడించారు.

## 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు.

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భవిష్యత్తులో దేశంలో ఏ ఉగ్రదాడి జరిగినా పాకిస్థాన్ అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జమ్మూకశ్మీర్‌లోని ఉదంపుర్‌లో ఆయన యోగాసనాలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. పాక్ ఇలాగే ఉగ్రవాదానికి మద్దతిస్తూ ఉంటే.. అందుకు ఆ దేశం అత్యంత దారుణమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏ చర్య తీసుకోవడానికైనా మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాం' అని పేర్కొన్నారు. 2016లోని సర్జికల్ స్ట్రైక్, 2019లోని వైమానిక దాడులకు కొనసాగింపే ఆపరేషన్ సిందూర్ అని ఆయన పేర్కొన్నారు. తమ 'థౌజండ్ కట్' పాలసీ పనిచేయదని ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు అర్థమైందన్నారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. అందులోభాగంగా పాక్‌లోని ఉగ్రస్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడి చేసి వాటిని ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. భారత్ దాడులకు వణికిపోయిన పాక్ చివరకు కాళ్లబేరానికి వచ్చింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేయాలనే లక్ష్యం నెరవేరడంతో కాల్పుల విరమణకు భారత్ సైతం అంగీకరించింది.

## రూ.500 లంచం తీసుకున్నందుకు పదేళ్ల తర్వాత జైలు



**దొడ్డబళ్లాపురం(కర్ణాటక):** రూ.500 లంచం తీసుకున్న పాపానికి రిటైర్డ్ అయిన 10 సంవత్సరాలకు ఒక విలేజ్ అకౌంటెంట్‌కు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. ఈ సంఘటన బెళగావిలో చోటుచేసుకుంది. నాగేశ్ శివంగేకర్ 30 సంవత్సరాల క్రితం విధుల్లో ఉన్న సమయంలో బెళగావి తాలూకా కడోలి గ్రామానికి చెందిన లక్ష్మణ్ ఓ పని కోసం నాగేశ్‌ను ఆశ్రయించగా రూ.500 లంచం డిమాండ్ చేశాడు. దీంతో లక్ష్మణ్ లోకాయుక్తకు ఫిర్యాదు చేశాడు. పథకం ప్రకారం లోకాయుక్త పోలీసులు దాడి చేసి నాగేశ్‌ను అరెస్టు చేశారు. 2006లో నాగేశ్‌కు కోర్టు రూ.వెయ్యి జరిమానా, ఏడాది జైలు శిక్ష విధించింది. తర్వాత ధార్వాడ హైకోర్టును ఆశ్రయించగా శిక్షను రద్దు చేసింది. అయితే అప్పటికే నాగేశ్ రిటైర్ య్యారు. అయితే లోకాయుక్త సుప్రీకోర్టుకు అప్పీలుకు వెళ్లింది. నాగేశ్‌కు పది సంవత్సరాల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఆయన్ను బెళగావి హిండలగా జైలుకు తరలించారు. కాగా ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతి చెంది 5ఏళ్లు కావడం గమనార్హం.

# రాయలసీమకు నామకరణం చేసిన తాత్వికుడు చిలుకూరి

దాదాపు 130 సంవత్సరాలు దత్తమండలాలు , సీడెడ్ జిల్లాలు అంటూ అవమాన కరంగా పిలుచుకునే ప్రాంతానికి రాయలసీమ అని గౌరవ ప్రదంగా పిలుచుకునే నామకరణం చేసింది చిలుకూరి నారాయణ రావు. 1946లో ఒక రేడియో ప్రసంగంలో చిలుకూరి నారాయణరావు తాను రాయలసీమ అన్న పేరును సూచించినందుకు గర్వపడు తున్నానని చెప్పుకోవటాన్ని ఎవరూ ఖండించలేదు. కాబట్టి ఈ పేరును చిలుకూరి నారాయణ రావే పునరుద్ధరించి ఉంటాడని భావిస్తున్నారు. 1800 సంవత్సరంలో నిజాం నవాబు ఎలుబడిలో ఉన్న నేటి సీమ ప్రాంతం సైనిక ఒప్పందంలో భాగంగా ఆంగ్లేయులకు నిజాము వదిలి వేయించు కున్నారు. అందుకే నాటి నుంచి సీడెడ్ జిల్లాలు అని పిలిచే వారు. సీడెడ్ అంటే అర్థం వదిలివేయించు కోవడం ఈ పేరు అవమానకరంగా ఉన్నదన్న పేరుతో ఆంగ్లేయులు దత్త మండలాలు అని కూడా పిలిచారు. ఇలా 1928 వరకు సాగింది. ఉత్తరాంధ్రకు చెందిన చిలుకూరి నారాయణరావు తెలుగు అధ్యాపకుడిగా అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో చేరారు. ఈ ప్రాంతంలోని గొప్పతనాన్ని పరిశీలించి, ఇంత గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతానికి అవమాన కరంగా సీడెడ్ , దత్తమండలాలు అని పిలవడం సరికాదని భావించారు. 1928 నవంబరులో ఆంధ్ర మహాసభలు నంద్యాలలో జరిగాయి. ఆ సభలలో సీమ నేతల కోరిక మేరకు 17,18 తేదీన దత్తమండలాల ప్రథమ మహాసభ కడప కోటి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో చిలుకూరి నారాయణ రావు, ఘన చరిత్ర కలిగిన ఆ ప్రాంతానికి దత్త మండలం , సీడెడ్ జిల్లాలు అని పిలవడం సరికాదని శ్రీకృష్ణ దేవరాయలు ఏలిన ప్రాంతం కనుక రాయలసీమ అని పేరు పెట్టాలని ప్రతిపాదించారు. ఆ సభలో పాల్గొన్న పప్పూరి రామాచార్యులు , నీలం సంజీవరెడ్డిలు బల పరచడంతో సభ ఆమోదించింది. నాటి నుంచి రాయలసీమగా మారింది. డా.చిలుకూరి నారాయణరావు (ఆగష్టు 9, 1889 – జూన్ 22, 1951) భాషావేత్త, చరిత్ర కారులు, సంస్కృతాంధ్ర పండితులు. మద్రాసు విశ్వ విద్యాలయంలో తొలిసారిగా తెలుగు సాహిత్యంలో పి.హెచ్.డి. చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఖురాన్ గ్రంథాన్ని అనువదించిన తొలివ్యక్తి చిలుకూరి నారాయణ రావు కావడం గమనార్హం. ఆయన



విశాఖపట్నం జిల్లా, పొందూరు సమీపంలోని ఆనంద పురంలో 1889, ఆగష్టు 9 న జన్మించారు. తండ్రి భీమాచారి. తల్లి లక్ష్మమ్మ. మాతృభాష కన్నడం. ఆయన శ్రీకాకుళం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసి, పర్లాకిమిడి, విజయనగరం లోని మహారాజా కళాశాలలో చదివి పట్టభద్రులయ్యారు. మద్రాసు విశ్వ విద్యాలయం నుండి తెలుగు, కన్నడం భాషలలో ఎం.ఏ. పట్టా పొందారు. పదకొండవ శతాబ్దం నాటి ఆంధ్ర భాష గురించి పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఉత్తర సర్కారు జిల్లాలలో ఇంగ్లీషు బోధన విధానం ప్రచారం చేయటానికి కొంతకాలం పాఠశాల పరీక్షకులుగా పనిచేశారు. తరువాత అనంతపురం దత్త మండల కళాశాల (తరువాతి కాలంలో గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ)లో ఆంధ్రోపన్యాసకులుగా చాలాకాలం పని చేశారు. ఆయన ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చే 'కళాప్రపూర్ణ' బిరుదును, కాశీ సంస్కృత విద్యాపీఠంచే 'మహోపాధ్యాయ' బిరుదును పొందారు. 'ఆంధ్ర బెర్నార్డ్ షా' అనే బిరుదుకూడ ఆయనకు దక్కింది. చిలుకూరి నారాయణరావు గిడుగు రామ్మూర్తితో పాటు వ్యావహారిక భాషా ఉద్యమ ప్రచారానికి విశేష కృషి చేశారు. 1933 లో జరిగిన అభినవాంధ్ర కవిపండిత మహాసభ, నారాయణరావు అధ్యక్షతన ఆధునిక వ్యవహారిక భాషనే బోధన భాషగా ఉపయోగిం చాలని తీర్మానించింది. ఆలంకారికులు, వైయాకరణుల మధ్యలో తెలుగు కవులు నలిగి పోయారని భావించారు. అందుకే 1937లో వెలువ రించిన ఆంధ్ర భాషా చరిత్రను అప్పట్లోనే వాడుక భాషలో రాశారు. మద్రాసు విశ్వ విద్యాలయంలో 1930 ఫిబ్రవరి ఆరోతేదీన తొలి సారిగా తెలుగు సాహిత్యంలో పిహెచ్.డి. చేసిన పండితుడు ఆయనే. ఆయన 240 గ్రంథాలు వ్రాశారు. ఒకలక్షా యాభైవేల తెలుగు సామెతలు సేకరించారని చెపుతారు. నవ్య సాహిత్య పరిషత్తు తొలి అధ్యక్షునిగా పని చేశారు. శ్రీకృష్ణ దేవరాయ విద్యా పరిషత్తు వ్యవస్థాపక అధ్యక్షులుగా, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలు ద్రావిడ భాషలని కాల్డ్ వెల్ పండితుని సిద్ధాంతంతో చిలుకూరి విభేదించారు. తమిళ, మలయాళ భాషలకు సన్నిహిత సంబంధం ఉంది, తెలుగు భాషకు తక్కిన ద్రావిడ భాషలతో సంబంధం లేదు, స్వతంత్రమైన స్థానం ఉందన్న గ్రియర్సన్ వాదనతో చిలుకూరి ఏకీభవించారు. తెలుగు లోకి ఖురాన్ గ్రంథాన్ని అనువ దించిన తొలివ్యక్తి చిలుకూరి నారాయణ రావు. మొదటి "తెలుగు కురాను" (1925), రెండవ ముద్రణ 1938 పీఠికలో ఆయన ఇలా అన్నాడు "ఎన్నియో సమయములందు హిందువులకు, ముస్లిములకు కలిగిన కలహముల వలన ఆపద రానున్నపుడు ఈ యాంధ్రానువాదము ఈ రెండు మతముల వారికిని సామరస్యమును కుదిరించినది. ఇదియే గ్రంథకర్తకును, గ్రంథ ప్రకాశకులకును బహుమానము". అని పేర్కొన్నారు. ఉమర్ ఖయ్యూమ్ వ్రాసిన రుబాయత్‌లను ముత్యాల సరములు అనే పేరుతో తెలుగులో వ్రాశారు. ఆయన1951, జూన్ 22 న పుట్ట కురుపు వ్యాధి వలన చెన్నైలో పరమ పదించారు.

# విప్లవానికి నాంది పలికిన తొలి త్యాగగాధలు

1897 జూన్ 22... భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక ఘట్టం కాదు, గుండెకు గుబులుతో తాకే జ్ఞాపకం. మహారాష్ట్రలోని పూణే నగరంలో బ్రిటిష్ అధికారులైన డబ్ల్యూ.సి.రాండ్, ఆయెర్స్ట్ హత్యలకు గురైన ఈ రోజు, భారత యువత బ్రిటిష్ పాలనపై సాయుధ నిరసనగా తొలి మంటలను రగిలించిన రోజు. మహారాష్ట్రలోని పూణే నగరంలో బ్రిటిష్ అధికారులు డబ్ల్యూ.సి. రాండ్, ఆయెర్స్ట్ హత్యకు గురైన ఈ సంఘటన, బ్రిటిష్ పాలనపై భారతీయుల అసహనానికి, అణచివేతకు వ్యతిరేకంగా రాజుకున్న అగ్నిపర్వతానికి ప్రతీక. ఈ హత్యల వెనుక ఉన్నవారు ఛాపేకర్ సోదరులు– దామోదర్ హరి, వాసుదేవ హరి, బాలకృష్ణ హరి %–% మరియు మహాదేవ్ వినాయక్ రనడే. వీరిని భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన తొలి విప్లవ కారులుగా చరిత్ర గుర్తిస్తుంది. 1857 తిరుగుబాటు తర్వాత భారతదేశంలో తీవ్రవాద జాతీయవాదం యొక్క మొదటి కేసు ఇది. 19వ శతాబ్దాంతంలో మహారాష్ట్రను ప్లేగు మహమ్మారి పట్టి కుదిపేసింది. ప్రజల మధ్య అపోహలు, అవిశ్వాసం వ్యాపించిన సమయంలో, ప్రజలకు ప్రగాఢంగా తోడుగా నిలవాల్సిన బ్రిటిష్ పాలకులు, దయా ధర్మాలు మరిచి దురాశ, దురాగ్రహాలకు లోనయ్యారు. ప్లేగు నివారణ పేరుతో పూణే నగరంలో స్పెషల్ ప్లేగ్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. కమిషనర్ డబ్ల్యూ.సి. రాండ్ ఆదేశాలపై బ్రిటిష్ సైనికులు స్థానికుల ఇళ్లలో బలవంతంగా చొరబడడం, మహిళల గౌరవాన్ని త్రోసిపుచ్చేలా ప్రవర్తించడం, ఆస్తులను ధ్వంసం చేయడం వంటి దుష్కృత్యాలకు పాల్పడ్డారు. ఈ పరిస్థితులు ప్రజలలో తీవ్ర అసహనాన్ని కలిగించగా, యువతలో ప్రత్యక్షంగా ప్రతీకారం తీర్చుకోవాలనే భావన చెలరేగింది.దామోదర్ హరి చాపేకర్ చిన్ననాటి నుంచే దేశభక్తితో పెరిగారు. దేశీయ సాంస్కృతిక సంస్థలైన వంగమయ సేవా సమితి వంటి ఉద్యమాల ద్వారా యువతను ఉత్తేజితం చేశారు. వాసుదేవ్, బాలకృష్ణ చాపేకర్ సోదరులు కూడా ఆయుధాల వినియోగంలో ప్రావీణ్యం సంపాదించారు. బ్రిటిష్ అధికారుల దురాచారాన్ని సహించలేని స్థితికి చేరుకున్న వీరు, రాండ్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మహాదేవ్ వినాయక్ రనడే అనే యువకుడు కూడా ఈ కుట్రలో వారితో సహకరించాడు. 1897 జూన్ 22న రాణి విక్టోరియా వజ్రోత్సవాల సందర్భంగా డబ్ల్యూ.సి. రాండ్ బగ్గీపై నగరానికి బయలుదేరిన సమయంలో ఛాపేకర్ సోదరులు ఆయన్ను వెంబడించి కాల్పులు జరిపారు. రాండ్ అక్కడికక్కడే మరణించగా, ఆయెర్స్ట్ తీవ్రంగా గాయపడ్డాడు. ఇది భారత స్వాతంత్ర్య



పోరాటంలో 'పథకబద్ధమైన తొలిసారిగా జరిపిన హత్య'గా చరిత్రలో నిలిచింది. ఈ సంఘటన తర్వాత పూణేలో కలకలం రేగింది. బ్రిటిష్ ప్రభుత్వం విచారణ చేపట్టి దామోదర్ హరిని అరెస్టు చేసింది. అతి కొద్ది కాలంలోనే వాసుదేవ్, బాలకృష్ణ, రనడే కూడా పట్టుబడ్డారు. చాపేకర్ సోదరుల విచారణ రహస్యంగా కాకుండా బహిరంగంగా జరిగింది. వారు తమ నేరాన్ని దాగకుండా ధైర్యంగా అంగీకరించి, దేశ సేవే తమ ధ్యేయమని?గా ప్రకటించారు. వారి తీర్పు ప్రకారం దామోదర్ హరిని 1898 ఏప్రిల్ 18న, వాసుదేవ్ హరిని 1899 మే 8న, బాలకృష్ణ హరిని 1899 మే 12న ఉరితీశారు. మహాదేవ్ రనడేను కూడా అదే విధంగా ఉరితీశారు. ఈ కుట్రకు సహకరించినట్లు ఆరోపణలపై ఖండో విష్ణు సాథే అనే విద్యార్థికి పదేళ్ల కఠిన శిక్ష విధించారు. చాపేకర్ సోదరులు చేపట్టిన చర్యను హింసాత్మకంగా పేర్కొనటం సామాన్యంగా జరిగే ముద్రవేయడమే కాని, అది బ్రిటిష్ అధికారుల దుర్మార్గ పాలనకు ఎదురుదెబ్బగా, తలెత్తిన సమర శంఖారావంగా భావించాలి. వీరి త్యాగం తదుపరి తరం యువతలో దేశభక్తిని, తిరుగుబాటును రగిలించింది. వీరి ప్రేరణతోనే సావర్కర్, భగత్ సింగ్, నేతాజీ , రాజగురు వంటి అనేక మంది స్వాతంత్ర్య యోధులు తమ తమ మార్గాల్లో పోరాటం చేపట్టారు. చాపేకర్ సోదరుల సంఘటన ఆధారంగా 1979లో రూపొందిన 'జూన' అనే మరాఠీ చిత్రం వారి త్యాగగాధను ప్రజల ముందుకు తీసుకొచ్చింది. ఈ చిత్రంలో చారిత్రక ప్రామాణికతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వారి దేశభక్తిని నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం జరిగింది. అలాగే 2017లో అదే పేరుతో మరో సినిమా రూపొందినది.చాపేకర్ సోదరుల విప్లవ చర్యలు దేశ స్వాతంత్ర్య చరిత్రకు తొలి సాయుధ పోరాటానికి నాంది పలికాయి. వారి ఆత్మత్యాగం భారతీయుల మది లోకి స్వేచ్ఛ పట్ల ఆకాంక్షను నాటింది. బ్రిటిష్ పాలనను ప్రతిపక్షించేందుకు జనహృదయాన్ని సిద్ధం చేసింది. మితిమీరిన రాజపాలనపై ప్రజాస్వామ్యాత్మక గళాన్ని కాదు, అవసరమైతే ఆయుధాన్ని కూడా ఎత్తాల్సిన పరిస్థితి అప్పటికి స్పష్టమైంది. వీరి త్యాగం చరిత్ర పుస్తకాల్లో చిన్న పేరుగా కనిపించవచ్చేమో గాని... భారతదేశ భవిష్యత్తును మలచిన తొలి ధైర్యవంతుల చారిత్రక చిరునామాగా శాశ్వతంగా నిలిచిపోతుంది. వారి అమరత తరం తరాలకు దేశభక్తికి మార్గసూచిగా నిలుస్తూనే ఉంటుంది.

# జీవవైవిధ్య నెలవులు వర్షారణ్యాలు

హరిత వృక్షాలకు నెలవులు, జీవకోటి తావులు, పర్యావరణహిత సేవలు చేస్తున్న వర్షారణ్యాలు లేదా రెయిన్ ఫారెస్టులు ప్రపంచ మానవాళి మనుగడకు అమూల్య సేవలు అందిస్తున్నాయి. నేలలో తేమ పునాదులుగా నిత్యం పచ్చని పందిరిలను పరుస్తున్న వర్షారణ్యాలు వివిధ వృక్ష జంతు చిరునామాలుగా నిలుస్తున్నాయి. కార్చిచ్చులకు తావులేని వర్షారణ్యాలు తరతరాలుగా మానవ జీవితాలకు నీడగా నిలుస్తూ, భూమాతను కాలుష్యం నుంచి కాపాడుతూ ఎనలేని సేవలను చేస్తున్నాయి. వర్షారణ్యాల ప్రాధాన్యాన్ని గుర్తించిన అంచర్జాతీయ పౌర సమాజం ప్రతి ఏట 22 జూన్ రోజున "ప్రపంచ వర్షారణ్యాల దినోత్సవం (వరల్డ్ రెయిన్‌ఫారెస్ట్ డే)"ను పాటించడం ఆనవాయితీగా మారింది. వర్షారణ్యాలను కాపాడుకోవడం, రక్షణ గొడుగులు పట్టడం మన కనీస కర్తవ్యం కావాలి. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకర వాతావరణం, జీవ వైవిధ్యం అందించడానికి నేడే కార్యాచరణకు పూనుకోవాలి. అడవుల నరికివేతను నిషేధించడం, అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడం, సుస్థిర ప్రణాళికలు అమలు చేయడం విధిగా జరగాలి. వర్షారణ్యాల్లో అపార పక్షులజాతులు, వైవిధ్య జంతు జాతులు, విలువైన వృక్ష సంపద దాగి ఉంటాయి. మానవాళికి సురక్షిత తాగునీరు అందించే నెలవులుగా వర్షారణ్యాలు పని చేస్తున్నాయి. గాలిలో కార్బన్ డై ఆక్సైడ్‌ను తగ్గించడం, భూమాత రక్షణకు చేయూతనివ్వడం, ప్రతికూల వాతావరణ మార్పులను కట్టడి చేయడం, విలువైన ఔషధాలను అందించడం, కలపను అందించడం, మాంసానికి తావులు, పర్యాటకానికి ఊతమివ్వడం, పోషకాహారాన్ని అందించడం, నేల సారాన్ని పెంచడం, సాంస్కృతిక ప్రదేశాలుగా నిలవడం, ఆహార భద్రతకు చేయూతనివ్వడం, జీవ వైవిధ్య పరిరక్షణ, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, మిలియన్ల కుటుంబాలకు జీవనోపాధులను కల్పించడం లాంటి పలు ప్రయోజనాలను వర్షారణ్యాలు కల్పిస్తున్నాయి.

# యుద్ధం.. దేశాధినేతల వైఫల్యాలకు అద్దం

యుద్ధాలు ఆగాలి, మనుషులు గెలవాలి, ప్రతి మరణం వెనుక ఒక కుటుంబం ఉంటుందన్న జ్ఞానం మన నేతలకు తెలియదా? యుద్ధోన్మాదం ఎన్నో ఆశలను ఆశయాలను చిదిమేస్తున్నా, యుద్ధం పరిష్కరించిన సమస్య లేదని తెలిసినా నిత్యం రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారు దేశాధినేతలు. యుద్ధం ప్రభావాలు విస్తృతంగా వ్యాపించి ఉంటాయి, దీర్ఘకాలికంగా లేదా స్వల్పకాలికంగా ఉండవచ్చు. సైనికులు యుద్ధాన్ని పౌరుల కంటే భిన్నంగా అనుభవిస్తారు. యుద్ధ సమయాల్లో ఇద్దరూ బాధపడుతున్నప్పటికీ, ముఖ్యంగా మహిళలు, పిల్లలు దారుణాలకు గురవుతున్నారు.గత దశాబ్దంలో సాయుధ పోరాటాలలో మరణించిన వారిలో రెండు మిలియన్ల మంది వరకు పిల్లలే. యుద్ధాలు విస్తృతమైన భావోద్వేగ మానసిక ఒత్తిడిని సృష్టిస్తాయి. ప్రతి ప్రాణం వెనుక ఒక తల్లి ప్రసవ వేదన ఉంది. జూన్ 2025లో ఇరానియన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, ఇరాన్ ప్రతీకార క్షిపణి దాడులతో తీవ్రతరం అయిన ఇరాన్– ఇజ్రాయెల్ యుద్ధం వినాశనానికి దారితీసింది. ఇరాన్‌లో 263 మంది పౌరులు, ఇజ్రాయెల్‌లో 24 మందితోసహా 657 మందికిపైగా మరణించారు. వేలాదిమంది గాయపడ్డారు, స్థానభ్రంశం చెందారు. జి7 శిఖరాగ్ర సమావేశంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సహా శాంతి కోసం ప్రపంచవ్యాప్తంగా పిలుపునిచ్చినప్పటికీ సంఘర్షణ కొనసాగుతోంది. ఇరాన్– ఇజ్రాయెల్ వివాదం స్పష్టమైన కేస్ స్టడీగా ఉండటంతో, లోతైన అపనమ్మకం, సంకుచిత ప్రయోజనాలు, దేశీయ రాజకీయాలు, వ్యవస్థాగత వైఫల్యాలలో సమాధానం ఉంది. ఇజ్రాయెల్, ఇరాన్ అణు ఆశయాలను అస్తిత్వముప్పుగా భావిస్తోంది, నటాంజ్, ఫోర్డోలను లక్ష్యంగా చేసుకున్న 'ఆపరేషన్ రైజింగ్ లయన్' వంటి ముందస్తు దాడులను సమర్థిస్తోంది. ప్రతిగా ఇరాన్ ఈ దాడులను సార్వభౌమాధికార ఉల్లంఘనలుగా భావిస్తోంది. టెల్ అవీవ్, హైఫా వంటి ఇజ్రాయెల్ నగరాలపై క్షిపణి దాడులను ప్రేరేపించింది. ఇరాన్ అణుబాంబును నిర్మిస్తున్నట్లు యుఎస్ నిఘా వర్గాలకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. అయినప్పటికీ హిజ్బుల్లా వంటి ప్రాక్సీలకు ఇరాన్ మద్దతు ఇవ్వడం ద్వారా ఇజ్రాయెల్ భయాలు తీవ్రతను పెంచాయి. దశాబ్దాల శత్రుత్వంలో పాతుకుపోయిన ఈ పరస్పర చర్య రెండు వైపులా దౌత్యంపై సందేహాస్పదంగా ఉంది. ఎందుకంటే ప్రతి ఒక్కరూ రాయితీలను బలహీనతగా భావిస్తారు. కఠినమైన దేశీయవర్గాలు తరచుగా రాజకీయ లాభం కోసం యుద్ధాన్ని కొనసాగిస్తాయి. ఇజ్రాయెల్‌లో అవినీతి ఆరోపణలు, గాజాపై విమర్శలను ఎదుర్కొంటున్న ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సంకీర్ణం, యుద్ధం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టింది, దేశాన్ని ఏకంచేసింది. ఇరాన్‌లో కమాండర్ హొస్సేన్ సలామి వంటి నాయకుల హత్య జాతీయవాదులను, పాలన విమర్శకులను కూడా సార్వభౌమాధికారం చుట్టూ తిప్పింది. ఇజ్రాయెల్ దాడులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ఇవ్వడం, శిఖరాగ్ర సమావేశం నుంచి ముందస్తుగా నిష్క్రమించడంతోపాటు, సమష్టి దౌత్యానికి పరిమిత నిబద్ధతను సూచించింది. యూరోపియన్ నాయకులు గల్ఫ్ మధ్యవర్తుల ద్వారా అణు చర్చలకోసం ఒత్తిడి చేశారు. కానీ అమెరికా పరపతి లేకుండా, వారి ప్రయత్నాలు విఫలమవుతాయి. ఇరాన్‌తో జతకట్టిన రష్యా, చైనా బలమైన జోక్యం కంటే తమ సొంత ప్రయోజనాలకు రష్యాకు ఉక్రెయిన్, చైనాకు చమురు ప్రాధాన్యత ఇస్తారు. ప్రధాన శక్తులు పొత్తులు వ్యూహాత్మక లక్ష్యాలను సమతుల్యం చేస్తున్నందున ఈ విచ్ఛిన్నం ఏకీకృత చర్యను బలహీనపరుస్తుంది.శాంతి ప్రోత్సాహకాల కంటే ఆర్థిక వ్యూహాత్మక ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నప్పుడు యుద్ధాలు కొనసాగుతాయి. హార్ముజ్ జలసంధిపై ఇరాన్ నియంత్రణ, దాని ఇంధన మౌలిక సదుపాయాలపై ఇజ్రాయెల్ దాడులు చమురు ధరలను పెంచాయి. ప్రపంచ మార్కెట్లను బెదిరించాయి. ఇజ్రాయెల్‌తో ఇరాన్ వ్యతిరేక అక్షంలో భాగమైన సౌదీ అరేబియా వంటి గల్ఫ్ దేశాలు వివాదం విస్తృతమైతే ప్రతీకార చర్యలను ఎదుర్కొంటాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని భారతదేశం ఈ సమతుల్య చర్యకు ఉదాహరణగా నిలుస్తుంది. చాబహార్ నౌకాశ్రయం ద్వారా ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలను కాపాడుకుంటుంది. మోడీ తటస్థ వైఖరి –యుఎన్ / ఎస్‌సిఒ అమరికలను తప్పించుకుంటూ సంభాషణను కోరడం భారతదేశ ప్రయోజనాలను కాపాడటానికి లెక్కించిన ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది. కానీ అది ధైర్యమైన మధ్యవర్తిత్వాన్ని పరిమితం చేస్తుంది. దేశాలు స్వార్థానికి ప్రాధాన్యత ఇస్తాయి, యుద్ధాన్ని ఆపడానికి సమష్టి సంకల్పాన్ని తగ్గిస్తాయి. అంతర్జాతీయ సంస్థల వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తోంది. అంతర్జాతీయ యంత్రాంగాలు తరచుగా శాంతిని అమలు చేయడంలో విఫలమవుతున్నాయి. వీటోల ద్వారా అడ్డుకోబడిన ఐక్యరాజ్య భద్రతా మండలి, బైండింగ్ తీర్మానాలను ఆమోదించడానికి కష్టపడుతుండగా, అణుప్రదేశాలపై దాడులను ఐఎఇఎ ఖండించడం అమలులో లేదు. ఇరాన్‌ను ఖండిస్తూనే ఇజ్రాయెల్ ఆత్మరక్షణకు మద్దతు ఇవ్వడం – జి7 ప్రతిస్పందన దాని తటస్థత, క్షీణింపజేసే పక్షపాతాన్ని వెల్లడిస్తుంది. ఇరాన్‌లోని ఫరాబి హాస్పిటల్ ఇజ్రాయెల్‌లోని సోరోకా మెడికల్ సెంటర్‌పై దాడులు వంటి అంతర్జాతీయ చట్ట ఉల్లంఘనలు అదుపు లేకుండా పోతాయి. నిబంధనలు దెబ్బతీస్తాయి. పౌర రక్షణ పట్ల రెండు వైపులా నిర్లక్ష్యంగా కనిపిస్తుంది. మానవ స్వభావం సైద్ధాంతిక విభజనలో భాగంలో, యుద్ధం మానవ ధోరణి కారణంగా కొనసాగుతుంది. దేశాధినేతలు సోషల్ మీడియా ధ్రువీకరించబడిన అభిప్రాయాలను ప్రతిబింబిస్తుంది. కొందరు ఇజ్రాయెల్ దాడులు వీరోచితంగా ప్రశంసించారు, మరికొందరు వాటిని ఖండించారు. ప్రచారం ద్వారా విస్తరించబడిన ఈ సరిదిద్దలేని భావజాలాలు రాజీని దూరం చేస్తాయి. ఇరానియన్లు, ఇజ్రాయెలీయుల కోసం ప్రతిపాదించబడిన సాంస్కృతిక మార్పిడులు, ప్రత్యర్థులను మానవీకరించగలవు. కానీ పాతుకుపోయిన ద్వేషాలు అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటాయి. యుద్ధాన్ని ఆపడానికి ఈ అడ్డంకులను అత్యవసర, బహుముఖ చర్యల ద్వారా అధిగమించాలి. నిజమైన నిబద్ధతతో కూడిన శిఖరాగ్ర సమావేశాలు ఫలవంతమైన పరిష్కారం చూపగలవు. చర్చలు విశ్వాసాన్ని పెంచుతాయి. ఐక్యరాజ్యసమితి లేదా ఖతార్ నేతృత్వంలోని శిఖరాగ్ర సమావేశం పునరుద్ధరించగలదు. తక్షణమే మానవాళికోసం రెండు దేశాలు యుద్ధాన్ని ఆపాలి.

## మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు

# వ్యతిరేకంగా పోరాడుదాం

**మోడీ పాలనలో వ్యవసాయ కార్మికులకు, పేదలకు, కౌలు రైతులకు రక్షణ లేదు**

**మోడీ పాలనలో ఉపాధి హామీకి నిధుల కోత, కార్పొరేట్ శక్తులకు మోత**

**అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్**





**వలిగొండ( ప్రభాత సూర్య) :** మోడీ ఆర్థిక విధానాలవల్ల, వారి పాలనలో వ్యవసాయ కార్మికులు, పేదలు, కవులు రైతులు 60 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వారికి రక్షణ లేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ ఆరోపించారు. ఉపాధి హామీకి నిధులు కోత పెట్టి కార్పొరేట్ శక్తులకు మాత్రం పెద్ద ఎత్తున సబ్సిడీలు ప్రకటించారని విమర్శించారు. ఈ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు కార్మికులు రైతాంగము సంఘటితంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ 4వ వర్ధంతి సందర్భంగా మహేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో " వ్యవసాయ కార్మికులు, ఉపాధి – పాలకుల వైఖరి " పై నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా వెంకట్ పాల్గొని మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే యోగ ఒకటే కాదని ప్రజలందరికీ తినడానికి పోషక హారము ఉండాలని, ప్రభుత్వం పౌష్టికమైన హారము అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పేదలకు పనిచేసి బతకడానికి పని దొరకడం లేదని సరైన హారం లేదని దీనితో అనేక మంది పేదలు అనారోగ్యాలకు గురై చనిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని, గత సంవత్సరం దేశవ్యాప్తంగా 380 కోట్ల పని దినాలు ఉంటే ఈ సంవత్సరం 280 కోట్ల పరిధినాలకు కుదించారని అన్నారు. ఉపాధి హామీ ఎత్తివేతకు మోడీ చేస్తున్న కుట్రలను వ్యవసాయ కూలీలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రోజురోజుకు దేశంలో ప్రజలకు కొనుగోలు శక్తి పడిపోతుందని నిత్యవసర వస్తువుల వినియోగంలో 100 దేశాల కన్నా మన దేశం వెనుకబడి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. మోడీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త కొత్త విధానాలతో మచ్చిక చేసుకుని భారత దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. మతం పేరుతో జనం మోడీ ప్రభుత్వానికి అణిగి మణిగి ఉండాలని చూస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ విధానాల వల్ల భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకిక తత్వానికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షవాదులు, లౌకిక శక్తులు, ప్రజాతంత్ర వాదులు సంఘటితంగా ఐక్యంగా పోరాటాలను ఉధృతంగా కొనసాగించాలని వెంకట్ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 1 కోటి 50 లక్షల ఎకరాల మిగులు భూములు ఉన్నాయని ఆ భూములన్నింటినీ భూమి లేని ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. భూమి ఉంటే ఆత్మగౌరవం ఉంటుందని, పేదరికం పోతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందుతాయి, బ్యాంకు రుణాలు కూడా వస్తాయని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కోనేరు రంగారావు భూ సిఫారసులను అమలు చేసి పేదలకు ప్రభుత్వ భూములను పంచాలని, సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, గంగదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి పమండల కార్యదర్శి కల్కూరి రామచంద్రం,ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రాధారపు మల్లేశం,సిలివేరు ఎల్లయ్య, బొజ్జ బాలయ్య, గాడి శ్రీను, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కొండపురం యాదగిరి,బోయ యాదయ్య,మానే సాలయ్య, చింతకాయల నర్సింహ, పద్మ ,అంజయ్య, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మైసోల్ల నరేందర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండే కిష్టయ్య, కొండూరు సత్తయ్య, కల్కూరి ముత్యాలు, ఏటెల్లీ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్

**తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య**

**14 వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించి ఉదమకారులు**



**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ నేత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు తెలంగాణ ఉద్యమ కారులు నివాళులర్పించారు. శనివారం ఖమ్మం నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద కు ఖాళీగా చేరుకున్న ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ మట్టికి పోరు పాఠం చెప్పిన గొప్ప అధ్యాపకుడు ఆచార్య జయశంకర్ సార్ సిద్ధాంతకర్తగా ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని అన్నారు. ఐదు దశాబ్దాలపాటు తెలంగాణ ఉద్యమ బాటలో అలుపెరుగక సాగిన పతికుడు మూడు దశల తెలంగాణ ఉద్యమానికి ప్రత్యక్ష సాక్షి అయినా జయశంకర్ అని గుర్తు చేశారు. భారతదేశంలో హైదరాబాద్ విలీనం తరువాత ఉద్యోగాలన్ని ఆంధ్రావలస వాదులు దోచుకుపోవడాన్ని చూసి చలించిన జయశంకర్ సార్ లాంటి వారు ముల్కీ నాన్ ముల్కీ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిర్వహించారు.ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ అనే నినాదంతో అనేకమంది నిరుద్యోగులను ఏకం చేసి నాటి ప్రభుత్వాలపై ఫజిల్ అలి కమిషన్ కి నివేదిక ఇచ్చిన గొప్ప మహనీయుడు జయశంకర్ సార్ అని సోమయ్య అన్నారు. అనేక బలిదానాలతో ఏర్పడిన తెలంగాణను అస్తవ్యస్తం చేసి ఉద్యమకారులకు వారి తల్లిదండ్రులకు అన్యాయం చేసి అప్పనంగా తెలంగాణను దోచుకున్న కేసీఆర్ కుటుంబ పాలనకు తెలంగాణ సమాజం ఏ విధంగా బుద్ధి చెప్పిందో గుర్తు చేసుకోవాలని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కుటుంబమంతా తెలంగాణ దోచుకుందని బత్తుల సోమయ్య అన్నారు.దోపిడీ దారులకు బుద్ధి చెప్పాలని తలంచిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని తెలంగాణ ప్రజలకు ఉద్యమకారులకు వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పందాలోనే రేవంత్ రెడ్డి కూడా నడిస్తే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.నీళ్లు నిధులు నియామకాలు అంటూ ఆంధ్ర పెత్తనం దారులపై చేసిన ఉద్యమం ఇంకా మాకు గుర్తుందని ఆ పోరాటస్ఫూర్తితో జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం ఎందాకైనా వెళ్తామని ఏ ప్రభుత్వాన్ని అయినా పడగొట్టేందుకు వినకాడబోమని సోమయ్య అన్నారు అన్నారు. అనంతరం ముల్క సురేష్ మాట్లాడుతూ గల్లి నుంచి ఢిల్లీ దాకా ఢిల్లీ నుంచి అమెరికా దాకా తెలంగాణ నినాదాన్ని వినిపించిన గొప్ప త్యాగశీలి జయశంకర్ సార్ అని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు సర్దార్ మాట్లాడుతూ జయశంకర్ సార్ ఇచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమకారుల హక్కులు సాధించుకుంటామని కలిసి వచ్చే ఉద్యమ సంఘాలన్నింటినీ ఉద్యమకారులందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని ప్రభుత్వ మాట వినకుంటే మరో ఉద్యమానికి నాంది పలుకుతామని అన్నారు. నివాళు లర్పించిన వారిలో పాలకుర్తి కృష్ణ, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అంబాల రామారావు, ఎస్ కే ఫక్రుద్దీన్ ఉల్లంగి పద్మ టి జేఏసీ జిల్లా జనరల్ సెక్రటరీ జంగిపల్లి రవి తునికి పాటి చారి మందడి వెంకటేశ్వర్లు వడిత్యా రాజేష్ నాయక్ కాలింగ్ గురవయ్య షేక్ అబ్జల్ కూరపాటి కృష్ణమూర్తి చిట్టిమల్లు రామాంజనేయులు కుర్రి ముత్తయ్య నరాటి చంద్రమోహన్ వడ్డెబోయిన వెంకటేశ్వర్లు లంజపల్లి రామస్వామి ఏపూరి సత్యనారాయణ ఉల్లూరి చంద్రకళ బత్తుల సుమతి బుజ్జయ్య కొత్త వెంకటరెడ్డి బండి వెంకట గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

**– ప్రపంచానికి భారత్ అందించిన అమూల్యమైన బహుమతి యోగా**





**గుండాల( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ మాట్లాడుతూ మనసు శరీరాల అపూర్వ సంగమంలా మనిషి మలిచే మహత్తర ప్రక్రియ పతంజలి మహర్షి మన భారతదేశానికి అందించిన యోగా ప్రక్రియ నేడు విశ్వవ్యాప్తమయిందని తెలియజేశారు.ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలంటే యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.బాలరాజు, జె.రామకృష్ణ,కె.రవి, ఆర్. భాగ్యలక్ష్మి,కె.ఉపేందరావు, యం.కృష్ణయ్య, పి.ఝాన్సీ రాణి,యండి.నిజాం,జి.శిరీష, ఐ.కవిత వీరితో పాటు స్థానిక పిహెచ్సి డాక్టర్ హైమావతి, ఏఎన్ఎం స్వర్ణలత, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## తారు రోడ్డుగా మార్చాలి

**టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంకన్న**





**ప్రభాత సూర్య మర్రిగూడ** మర్రిగూడ మండలం లోని దామర భీమనపల్లి గ్రామం నుండి తానేదారుపల్లి గ్రామం వరకు ఉన్న తారు రోడ్డుగా బీటీ రోడ్డుగా మార్చాలని మర్రిగూడ మండలంలో విలేకరుల సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంకన్న మాట్లాడారు గ్రామాల మధ్య ఉన్న తారు రోడ్డు కంకర తేలి గుంతలు ఏర్పడి వాహనాలకు రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వచ్చేది వర్షాకాలం కాబట్టి రైతులకు ఇబ్బంది జరగకుండా వాహనాలకు ఇబ్బంది జరగకుండా ప్రభుత్వం బీటీ రోడ్డు నిర్మించాలని రోడ్డుకు ప్రతిపాదనలు పంపాలని గ్రామ ప్రజలు మరియు దోమల వెంకన్న తెలియజేశారు

## ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ 14వ వర్ధంతి



**చౌటుప్పల్, ( సూర్య ప్రతినిధి) భువనగిరి జిల్లా** చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 14వ వర్ధంతి బిఆర్ఎస్ పార్టీ 6 వార్డు అధ్యక్షులు రావుల ముత్యాలు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రావుల ముత్యాలు మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమం కోసం చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజరత్నం,గ్యార కృష్ణ,బొడ్డు ముత్యం గౌడ్ ,రావుల లింగస్వామి,కేతరాజు బాలకృష్ణ,మిద్దెల వీరేశం,గ్యార సుధాకర్,జిట్టా కృష్ణ యాదవ్ ఉబ్బు నరసింహ,ఎండి అస్లం,నాని డిజిటల్,కేతరాజు అంజయ్య,జిట్టా వెంకటేష్,కేతరాజు గణేష్, తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## విద్యార్థుల యొక్క శారీరక మానసిక వికాసం కొరకు యోగా ఎంతో తోడ్పడుతుంది



**చౌటుప్పల్, ( ప్రభాత సూర్య):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌటుప్పల్ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 98 మంది విద్యార్థులు ఉదయం 6:30 నుండి 7:45 వరకు యోగా అభ్యసన చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే శివకుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల యొక్క శారీరక మానసిక వికాసం కొరకు యోగా ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకే నిద్రలేచి గంటసేపు యోగాభ్యాసం చేయాలని సూచించారు. యోగా శిక్షకుడు యువరాజు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి శోభా విద్యార్థుల చేత యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ పాల్గొని తాము స్వయంగా యోగా చేస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,సిహెచ్ రాంబాబు,జి భాస్కర్,అరుణ,వి మాధవి రెడ్డి,బి హేమలత,వి సలోమి,ఐ భాగ్యశ్రీ, సిహెచ్ నరసయ్య,బి నవమి, నీరద,కే వాణి,డి జనార్దన్ రెడ్డి,ఎం మహేందర్ రెడ్డి,ఆర్ శ్రవణ్ కుమార్, వి అరుణకుమారి, కే సత్యనారాయణ, ఎమ్ నాగలక్ష్మి, ఎన్ వెంకటయ్య,సవిత, కమల మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి. ..బత్తుల శంకర్






**చౌటుప్పల్, ( ప్రభాత సూర్య):** విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ అన్నారు. శనివారం కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులు సిగ్నేచర్ డే(విడిపోవడానికి చివరి కలయిక) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కళాశాల నుండి వెళ్లిపోతున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్ప గొప్ప ఉద్యోగాలు సాధించి, కళాశాలకు, తల్లిదండ్రులకు గొప్ప కీర్తిని తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు తీపి గుర్తుగా తాము ప్రత్యేకంగా చేయించుకున్న టీ షర్ట్స్ పైన తమ ఫ్రెండ్స్ సిగ్నేచర్స్ ని చేయించుకొని దుఃఖంతో వీడ్కోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పోలు విష్ణు కుమార్, డైరెక్టర్స్ చిలువేరు దుర్గయ్య, కట్టెల లింగస్వామి, రాములు, లింగయ్య, నాగలక్ష్మి, మహేష్, విజయ రాణి, బాలరాజు, శ్రీవాణి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో కార్పొరేటర్ చామకూరి




**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** ఖమ్మం నగరం జిపిఎస్ సంభాని నగర్ పాఠశాల లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ హాజరై విద్యార్థులతో కలిసి యోగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గౌరీ ఉపాధ్యాయులు జీవన్ %దీ%. ఉష మీనా అరుంధతి అంగన్వాడీ టీచర్స్ లలిత కుమారి జ్యోతి నాగమణి నాగమణి కార్యకర్తలు పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యోగ శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది

### జిల్లా ఉపాధ్యక్షుడు బచనగొని దేవేందర్ యాదవ్



**సంస్థాన్ నారాయణపురం, ( ప్రభాత సూర్య):** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సుర్వీరాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయ ప్రాంగణంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది, ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షుడు బచనగొని దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ యోగ శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, ఒత్తిడి,ఆందోళనను తగ్గిస్తుంది, ఏకాగ్రత, మానసిక స్పష్టతను మెరుగుపరుస్తుంది, ఆధ్యాత్మిక వృద్ధికి దారితీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపికిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర నరసింహ గౌడ్, జిల్లా నాయకులు వంగరి రఘు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, జక్కర్తి బిక్షం,చిలువేరు వెంకటేష్, సంపతి సుధాకర్ రెడ్డి, ఎలిజాల శ్రీను, కట్కూరి వెంకటేష్, గొల్లూరు యాదగిరి,కోడూరీ బీరప్ప, సురపల్లి జవహర్, జక్కర్తి నరసింహ,ఉస్కాగుల గిరి, నెల్లికంటి శ్రీశైలం,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి వినాయక బైక్ పాయింట్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపూర్,( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నందు శ్రీ సిద్ధి వినాయక బైక్ పాయింట్ ప్రోపరేటర్ జుపెల్లి నరేష్ నూతన బైక్ పాయింట్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, అందే యాదయ్య యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణ, భూపని బలరాం, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, దుర్గం గోపాల్, ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు, విడం సాయి కిషోర్ నేత, కొండ నవీన్, మాజీ వార్డ్ మెంబర్లు రవి, బాలకృష్ణ, రేవనపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సమరానికి సన్నద్ధమవుదాం

## కార్యకర్తలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**సంస్థాన్ నారాయణపుర్, ( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో టౌన్ కాంగ్రెస్ పార్టీ బూతు స్థాయి కార్యకర్తలు ముఖ్య నాయకుల తో త్వరలో జరగబోవుచున్న స్థానికసమరానికి సన్నద్ధం కావాలని టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అమలుపరుచుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసే విధంగా గ్రామస్థాయి నాయకులు కార్యకర్త లు కృషి చేయాలని సంసిద్ధం చేసేందుకు వ్యూహాత్మకంగా కార్యాచరణ అమలు చేసుకుని ముందుకెళ్లాలని చర్చించటం జరిగింది. స్థానిక ఎన్నికలలో గెలిపే ధ్యేయముగా పనిచేయాలని కోరమైనది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారము మండలములో అన్ని గ్రామాలలో స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలని అని అన్నారు . ప్రభుత్వం అమలు పరుస్తున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు సన్న బియ్యం పంపిణీ. గృహ జ్యోతి మహాలక్ష్మి దీపం పథకం లాంటి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల రైతుల కార్మికుల సంక్షేమ కోసం కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,రాచకొండ రమేష్ బాబు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ చిలువేరు నరసింహ,గునిగంటి రాజు గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్. ప్రధాన కార్యదర్శి కొండ నవీన్ గౌడ్ మహేశ్వరం విగ్నేశ్వర్ జక్కల యాదయ్య చిలువేరు రమేష్ బొమ్మరబోయిన రవికుమార్ అంతటి స్వామి గౌడ్ బల్గూరి శివ గొల్లూరి నవీన్, చిలువేరు అంజయ్య, రేవనపల్లి గోపాల్ , ఎండి ముసాఖాన్,ఎండి వాజిద్, మెగావత్ నరసింహ, గుండమల్ల బాలకృష్ణ, వలిగొండ మాధవులు,రాస మల్ల రమేష్, రావుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో రప్పా..రప్పా రాజకీయాలు




**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం రాజకీయాలు ప్రతి రోజూ హీటెక్కుతున్నాయి. ఎన్నికలయి ఏడాది పూర్తి కాక ముందే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలయింది. 2019లో టీడీపీ పార్టీ ఓడిపోయినప్పుడు కూడా ఇంతే.ఏడాదిలోనే అప్పుడు కూడా రాజకీయాలు వేడెక్కాయి. ఎన్నికల వరకూ కొనసాగాయి. ఇప్పుడు కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా పర్యటనతో మరింత హీటెక్కాయి. రప్పా రప్పా రాజకీయాలు నడుస్తున్నాయి. పుష్ప సినిమాలో డైలాగులు నేరుగా పొలిటికల్ స్క్రీన్ పై ప్రత్యక్ష్యమవుతున్నాయి. మాటల యుద్ధం మొదలయింది. ఇద్దరు ఎవరికి వారు తగ్గేదిలేదు అన్నట్లుగానే చంద్రబాబు, జగన్ వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా యువతను ఆకట్టుకునేందుకు ఇలాంటి నినాదాలతో నేతలు ముందుకు వెళుతున్నారా? అన్నఅనుమానం అందిరిలోనూ కలుగుతుంది.జగన్ పల్నాడు జిల్లాలో పర్యటనలో ఇద్దరు మరణించారని, వారి మృతి జగన్ కారణమని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు కందుకూరులో,గుంటూరులో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో అమాయకులు మరణించిన విషయాన్ని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియా పోస్టుల ద్వారా గుర్తు చేస్తున్నారు. నాడు ఇరుకు సందుల్లో పెట్టి జనం వచ్చారని నమ్మించే ప్రయత్నం చేయబట్టే కందుకూరులో అంత మంది మరణించడానికి కారణమని నాడు అధికారంలో ఉన్న వైసీపీ చెప్పి రాష్ట్రమంతటా సభలు, సమావేశాలపై ఆంక్షలు విధిస్తే, నేడు జగన్ పర్యటనపై ఆంక్షలు విధిస్తూ మూడు వాహనాలకు, వందమందికిమించి వెళ్లడానికి వీలు లేదని చెబుతోంది. మానవతను పెంపొందించే సామూహిక ప్రక్రియ అధికారంలో ఎవరున్నా... నాడు జగన్ అయినా నేడు చంద్రబాబు అయినా ఒకటే లక్ష్యం. సభలకు, సమావేశాలకు, పర్యటనలకు ఎక్కువ మంది జనం వచ్చినట్లు కనపడితే అది సామాన్య ప్రజలపై ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన కట్టడి చేయడానికి కారణమంటున్నారు. ప్రధానంగా ప్రధాన మీడియా మరుగున పడిపోయి సోషల్ మీడియా విస్తృతంగా పెరిగిన నేటి కాలంలో పర్యటనలకు హైప్ రావడం ఇష్టం లేకనే ఇలాంటి అనవసర ఆంక్షలు పెడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నాడు జగన్ ఏపీలో రాజకీయ సభలు, సమావేశాలకు ఏకంగా ఒక జీవోను విడుదల చేశారు. దానిపై అప్పట్లో చంద్రబాబు న్యాయపోరాటం చేశారు.నేడు చంద్రబాబు ప్రభుత్వంలో కూడా అదేరకమైన ఆంక్షలు విధిస్తుండటంతో ఏపీ పాలిటిక్స్ నిజంగానే రప్పా రప్పాగానే నడుస్తున్నాయంటున్నారు. ఇద్దరిలో ఎవరూ సుద్దపూసలు కాదు. పుణ్యాత్ములు కాదన్నది సామాన్యుల మాటగా వినిపిస్తుంది. ఇక వైసీపీ అధికారంలోకి రాగానే జాతరలో పొట్టేళ్లను నరికినట్లు రప్పారప్పా నరికేస్తామంటూ జగన్ పల్నాడు పర్యటనలో ఫ్లెక్సీలు వెలిశాయి.అయితే ఆ ఫ్లెక్సీపట్టుకుంది గతంలో టీడీపీ కార్యకర్త అని వైసీపీనేతలు చెబుతున్నారు. అసలు రప్పా రప్పా అంటూ పుష్పసినిమా డైలాగు చెబితే తప్పేంటి.. అడ్డంగా తల అటు ఇటూ ఊపినా కేసులు పెట్టడం కామన్ అయిందని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించారు. ఇదేమి రాజకీయం అంటూ ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కౌంటర్ ఇస్తూ నాయకులకు హుందాతనం ఉండాలని, ఒకవైపు యోగా డే వేడుకలు జరుగుతుంటే మరికొందరు రప్పా రప్పా అంటున్నారన్నానిఎద్దేవా చేశారు. ఒకప్పుడు ఊళ్లలో గ్రామ దేవతలకు పొట్టేళ్లను బలి ఇచ్చేటప్పుడు రప్పా రప్పా అనేవారని, ఇష్టానుసారంగా టెర్రరిజం క్రియేట్ చేస్తే ఊరుకోబోమని చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో మొత్తం మీద ఏపీలో రప్పా రప్పారాజకీయం ఎటువైపు దారి తీస్తుందోచూడాలి.

# లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు ప్రిపేర్




**ఏలూరు :** ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలు మామూలుగా లేవు. ఇక వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు న్నాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీలు ఇలా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీలు, వైసీపీ అమితుమీ తేల్చుకోవడానికి సిద్ధమయ్యాయి. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పెద్దగా ఇబ్బంది ఉండదు. అందులో పార్టీ సింబల్ ఉండదు. కాకపోతే పార్టీ బలపర్చిన అభ్యర్థులే గెలిచి సర్పంచ్, ఉప సర్పంచ్ లుగా ఎన్నికవుతారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో మాత్రం ఖచ్చితంగా పార్టీ సింబల్ ఉండటం, బీఫారాలు కూడా ఉండటంతో వీటి ఫలితాలు అధికార, విపక్ష పార్టీలు రాజకీయాలపై ఒక అంచనాకు వచ్చేందుకు అవకాశముంటుంది. సహజంగానే అధికార పార్టీకి... స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. మరో నాలుగేళ్లు అధికారంలో ఉండటంతో అధికార పార్టీ వైపు ప్రజలు కూడా మొగ్గు చూపుతారు. అధికార పార్టీకి చెందిన వారు ఎన్నికయితే తమ సమస్యలను పరిష్కరిస్తారని భావించి అటు వైపు చూస్తారు. అయితే ఏపీ రాజకీయాలను నమ్మలేం. ప్రజల్లో ఉన్న అసంతృప్తి, సంతృప్తి పాళ్లను కొలమానంగా దీనిని పరిగణనలోకి తీసుకోవడానికి కూడా వీలులేదు. వైసీపీ హయాంలో జరిగిన స్థానికసంస్థల ఎన్నికల్లో ప్రజలు వైసీపీ వైపు మొగ్గు చూపారు. దాదాపు అన్ని కార్పొరేషన్లను వైసీపీ కైవసం చేసుకుంది. మున్సిపాలిటీల్లో తాడిపత్రి మినహాయిస్తే అన్నింటిని ఫ్యాన్ పార్టీ గెలుచుకుంది. పంచాయతీలంటే వైసీపీ అనుకూలురే ఎన్నికయ్యారు... మానవతను పెంపొందించే సామూహిక ప్రక్రియ వైసీపీ, టీడీపీ నేతల ధీమా.... అయితే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు అధికార పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ ఫలితాలతో కూటమి ప్రభుత్వం తేలిపోవడం ఖాయమని ధీమాగా ఉన్నారు. కానీ టీడీపీ నేతల్లో ఏ మాత్రం బెరుకు, భయం లేదు. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీల్లో ఎక్కువ భాగం అమలుచేయడంతో పాటు ఇంకా కొన్నింటిని అమలు చేయడానికి రెడీ అవుతుండటంతో ఎన్నికల సమయానికి తమకు గ్రౌండ్ అనుకూలంగా మారుతుందని టీడీపీ నేతలు లెక్కలు వేసుకుంటు?న్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు తమ నియోజకవర్గం, జిల్లాల పరిధిలో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో క్లీన్ స్వీప్ చేస్తామన్న నమ్మకం పసుపు పార్టీ నేతల్లో ఉంది. అనేక అంశాలు ప్రభావితం చేసే... కానీ అనేక అంశాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పనిచేస్తాయని చెప్పక తప్పదు. ఇచ్చిన హామీలు అమలయిన వారు హ్యాపీగా ఉంటారు. అమలు కాని వారు అసంతృప్తిగా ఉంటారు. పథకాలు దక్కని వారు ఖచ్చితంగా అధికార పార్టీపై అసహనంతో ఉంటారు. దక్కిన వారు మళ్లీ అధికార పార్టీ గుర్తుపైనే ఓటేస్తారు. అయితే అధికారంలో ఉన్న పార్టీ ఏ మేరకు పథకాలను అందించింది? ఎంత అభివృద్ధి ఆ ప్రాంతంలో ఈ ఏడాదిలో సాధించింది? అన్న దానిపైనే ఎక్కువగా స్థానికసంస్థల ఫలితాలు ఆధారపడి ఉంటాయి. మరొక వైపు అధికార పార్టీకి ఎటూ అధికారం అడ్వాంటేజీగా ఉంటుంది. అందుకే వచ్చే ఏడాది జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనం నుంచి సౌండ్ ఎలా వస్తుందన్నది చూడాల్సి ఉంది. అయితే ఈ ఫలితాలు సాధారణ ఎన్నికలకు ప్రభావితం చేయలేవని స్పష్టంగా చెప్పొచ్చు. ఎందుకంటే నాలుగేళ్ల సమయం ఉంది కాబట్టి.

# బిజినెస్

## ఇక అన్ని ద్విచక్ర వాహనాలకు ఎబిఎస్ సిస్టమ్



ఎబిఎస్ అమర్చడం వల్ల ద్విచక్ర వాహనాల ధర పెరుగుతుంది. చిన్న బైక్‌లు, స్కూటర్ల ధర రూ. 2,500 నుండి రూ. 5,000 వరకు పెరగవచ్చు. గత సంవత్సరం (2024-25), 92.6 లక్షల మోటార్‌సైకిళ్లు, 68.5 లక్షల స్కూటర్లు అమ్ముడయ్యాయి. భారత ప్రభుత్వం వచ్చే ఏడాది నుండి అన్ని ద్విచక్ర వాహనాలలో (మోటార్ సైకిళ్ళు, స్కూటర్లు) యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ఏర్పాటును తప్పనిసరి చేయబోతోంది. ప్రభుత్వం త్వరలో ఈ విషయంలో నోటిఫికేషన్ జారీ చేయవచ్చు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, తద్వారా ద్విచక్ర వాహన డ్రైవర్ల భద్రతను పెంచడానికి ఈ నిబంధనను రూపొందిస్తున్నారు. ఇటి నివేదిక ప్రకారం.. ప్రస్తుతం ఈ నియమం 150సిసి కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న బైక్‌లపై మాత్రమే వర్తిస్తుంది. ఇప్పుడు ఇది అన్ని ద్విచక్ర వాహనాలకు, ముఖ్యంగా చిన్న, చౌక మోడళ్లకు కూడా వర్తిస్తుంది. భారతదేశంలో విక్రయించే దాదాపు 75% ద్విచక్ర వాహనాలు చిన్న ఇంజిన్‌లను కలిగి ఉంటాయి (75సిసి నుండి 125సిసి). ఎబిఎస్ అనేది ఆకస్మిక బ్రేకింగ్ వేసినప్పుడు చక్రాలు లాక్ అవ్వకుండా నిరోధించే సాంకేతికత. ఇది వాహనం జారిపోకుండా నిరోధిస్తుంది. అలాగే డ్రైవర్ వాహనాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. వాహనం స్కిడ్ కాకుండా నివారిస్తుంది. ఇది ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 2022 సంవత్సరంలో భారతదేశంలో జరిగిన 1,51,997 రోడ్డు ప్రమాదాలలో దాదాపు 20% ద్విచక్ర వాహనాలకు సంబంధించినవి.

## ఇక ఇలా చేయకుంటే సిమ్‌కార్డు పొందలేరు!



భారత ప్రభుత్వం ఇటీవల ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. మొబైల్ నంబర్లు, వ్యాపార కాల్‌లకు కెవైసి ని తప్పనిసరి చేసింది. టెలికాం రంగంలో పారదర్శకత, భద్రత, చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వం ప్రకారం, ఇప్పుడు ప్రీపెయిడ్ లేదా పోస్ట్‌పెయిడ్ అయినా అన్ని మొబైల్ నంబర్‌లకు కెవైసి ప్రక్రియ తప్పనిసరి అవుతుంది. గతంలో ప్రీపెయిడ్ వినియోగదారులకు కేవైసీ సౌలభ్యం ఉండేది. ఇక్కడ వారు పూర్తి కేవైసీ లేకుండా కూడా సిమ్ కార్డులను పొందవచ్చు. కానీ ఇప్పుడు అలా కుదరదు. కొత్త మార్గదర్శకాల ప్రకారం, వినియోగదారులు వారి గుర్తింపు, చిరునామా రుజువుతో కేవైసీని పూర్తి చేయాలి. ఈ ప్రక్రియను ఆఫ్‌లైన్‌లో (టెలికాం స్టోర్లలో) లేదా ఆన్‌లైన్‌లో (టెలికాం కంపెనీల వెబ్‌సైట్‌లు లేదా యాప్‌ల ద్వారా) పూర్తి చేయవచ్చు. భద్రత, పారదర్శకతను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేవైసీ లేకుంటే ఉగ్రవాద నిధులు, మనీ లాండరింగ్, మోసం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అణిచివేస్తుంది. దీనితో పాటు, అన్ని మొబైల్ నంబర్లు నమోదిత వినియోగదారులకు అనుసంధానించబడి ఉన్నాయని నిర్ధారిస్తుంది. దీనివల్ల అత్యవసర సేవలు, ప్రభుత్వ పథకాలను సులభంగా యాక్సెస్ చేయవచ్చు. కొత్త విధానం వల్ల అతిపెద్ద ప్రభావం ప్రీపెయిడ్ వినియోగదారులపై ఉంటుంది. వారు ఇకపై కేవైసీ లేకుండా సిమ్ కార్డులను పొందలేరు. ఈ ప్రక్రియ కొంచెం తక్కువ సౌకర్యవంతంగా ఉంటుంది. కానీ దీర్ఘకాలంలో ఇది భద్రత, నమ్మకాన్ని పెంచుతుంది. ఇప్పటికే కెవైసి పూర్తి చేసిన పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు ఇబ్బంది ఉండదు. అయితే, వారు ఎప్పటికప్పుడు కేవైసీ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. కెవైసి ఎలా చేయాలి? కేవైసీని పూర్తి చేయడానికి సిమ్ కార్డు దారులు గుర్తింపు రుజువు (ఆధార్

# ఎయిర్ ఇండియాను వెంటాడుతున్న ప్రమాదాలు



గత కొన్ని రోజులుగా ఎయిర్ ఇండియా విమానాలు వరుస ప్రమాదాలను చవి చూస్తున్నాయి. తాజాగా ఎయిర్ ఇండియా విమానం ఇాX 2470 ఒక పక్షితో ఢీకొట్టింది. దీంతో విమానాన్ని పూణేలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఆ తర్వాత ఈ విషయం బయటపడింది. ఇందుకు సంబంధించి, జూన్ 20న పూణే నుండి ఢిల్లీకి ఎగురుతున్న ఎఐ 2470 విమానం పక్షి ఢీకొనడం వల్ల రద్దు చేయడం జరిగిందని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. ఇన్‌కమింగ్ విమానం పూణేలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత ఇది బయటపడింది. దర్యాప్తు కోసం విమానాన్ని నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణీకులను ఢిల్లీకి తీసుకెళ్లడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. మరోవైపు తనిఖీల నేపథ్యంలో ఎయిర్ ఇండియా జూన్ 21 మరియు జూలై 15 మధ్య 16 అంతర్జాతీయ విమాన మార్గాల్లో విమానాలను తగ్గిస్తున్నట్లు తెలిపింది. ఈ సమయంలో, 3 విదేశీ మార్గాల్లో విమానాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత, ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా పేర్కొంది. ఈ లక్ష్యం ప్రోగ్రామ్ స్థిరత్వాన్ని పునరుద్ధరించడమేనని ఎయిర్‌లైన్ తెలిపింది. అలాగే, ప్రయాణీకులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించాలని నిర్ణయించింది. శుక్రవారం నాడు ఎయిర్ ఇండియా 8 విమానాలను రద్దు చేసింది. వీటిలో 4 అంతర్జాతీయ, 4 దేశీయ విమానాలు ఉన్నాయి. నిర్వహణ, కార్యాచరణ కారణాల వల్ల విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్‌లైన్ పేర్కొంది. ఈ విషయంలో అధికారిక ప్రకటనలో ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని పేర్కొంది. వీలైనంత త్వరగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రయాణీకులకు రద్దు, పూర్తి వాపసు లేదా రీషెడ్యూల్ సౌకర్యం కల్పించారు. గతంలో, వైడ్-బాడీ విమానాలతో నడిచే విమానాలను తాత్కాలికంగా 15 శాతం తగ్గిస్తున్నట్లు ఎయిర్‌లైన్ తెలిపింది. ఈ తగ్గింపు జూలై 21 నుండి 15 వరకు కొనసాగుతుంది. ఢిల్లీ-నైరోబి, అమృత్‌సర్-లండన్ (గాట్విక్), గోవా (మోపా)-లండన్ (గాట్విక్) సర్వీసులు జూలై 15 వరకు నిలిపివేయడం జరిగింది. ఉత్తర అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, తూర్పు ప్రాంతాల నగరాలను అనుసంధానించే 16 అంతర్జాతీయ మార్గాల్లో విమానాలు తగ్గించింది.

## అబ్బురపరిచేలా ఎన్ఐఎటి శిక్షణ పొందిన విద్యార్థుల ప్రతిభ



ఇండస్ట్రీ రెడీ శిక్షణ పొందుతున్న ఎన్ఐఎటి ఫస్ట్ ఇయర్ విద్యార్థుల బృందం, జాతీయ స్థాయిలో జరిగిన 'ది మ్యాట్రిక్స్ ప్రోటోకాల్' ఎఐ హ్యాకథాన్ ఫైనల్ రౌండ్ కి ఎంపికైన టాప్-10 టీమ్స్ లో ఒకటిగా నిలిచింది. ఈ 48 గంటల ఫిన్టెక్ ఇన్నోవేషన్ స్ప్రింట్ ను భారతదేశంలోనే అగ్రస్థానంలో ఉన్న పియర్-టు-పియర్ లెండింగ్ ప్లాట్ఫారమ్ లెన్డెన్ఫ ఆధ్వర్యంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో జూన్ 13. నుంచి 15 వరకు ముంబయిలో నిర్వహించారు. ఈ పోటీలో భాగంగా పాల్గొన్నవారు, నిత్య ఆదాయం లేని వ్యక్తులకోసం ఏఐ ఆధారిత క్రెడిట్ స్కోరింగ్ మోడల్స్ రూపొందించాల్సిన ఛాలెంజ్ ఎదురుకున్నారు. ఇది ప్రస్తుత ఫిన్టెక్ రంగంలో ఒక పెద్ద సమస్యగా పరిగణించబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్కు భారతదేశం నలుమూలల నుంచే కాదు, ఆస్ట్రేలియా, బ్రెజిల్, జర్మనీ, నేపాల్, పెరూ, సౌదీ అరేబియా లాంటి దేశాల నుంచి కలిపి మొత్తం 1,800 మందికి పైగా పాల్గొన్నారు. ఆన్లైన్ రౌండ్ చాలా కఠినంగా ఉండటంతో, చివరికి టాప్ 150 సమస్య పరిష్కర్తలకు ముంబయిలో జరిగే ఆఫ్లైన్ ఫైనల్స్కు ఎంపిక చేశారు. వీరిలో ఐఐటీలు, ఎన్ ఐటీ లు, ఐఐఎంలు, ఐఎస్ ఐ లాంటి అగ్ర విద్యాసంస్థల విద్యార్థులతో పాటు, కాగ్నిజెంట్, మోర్గాన్ స్టాన్లీ. మహీంద్రా, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్, ఆదిత్య బిర్లా క్యాపిటల్, ఈఎక్సెల్, వొడాఫోన్ ఐడియా, ఒరాకిల్, జేపీ మోర్గాన్ చేస్, ఎంఎల్ ఎక్స్పర్ట్స్ ఏఐ, లాంటి దిగ్గజ సంస్థల టెక్నాలజీ నిపుణులు కూడా ఉన్నారు. ఇండస్ట్రీ రెడీ శిక్షణ పొందుతున్న ఎన్ఐఎటి విద్యార్థులు జాతీయ ఫిన్టెక్ హ్యాకథాన్లో తొలిసారిగా పాల్గొన్నారు. కానీ ఆ మొదటిప్రయత్నమే గొప్ప విజయాన్ని అందించింది. అనుభవజ్ఞులైన ప్రొఫెషనల్స్, ఫ్రీలాన్సెవలపర్లు, స్టార్టప్ ఫౌండర్ల తో పోటీపడి టాప్-10లో చోటు దక్కించుకున్నారు. ఎన్ఐఎటి ఫ్యాకల్టీ, ఆలుమ్నీ మెంటర్ల మార్గదర్శకత్వంలో విద్యార్థులు స్థిరమైన ఆదాయం లేని వ్యక్తుల కోసం వారి ఆదాయాన్ని అంచనా వేసే ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మోడల్ తయారు చేశారు. ఇది వారికి రీపేమెంట్ క్రెడిట్ స్కోర్ను జెనరేట్ చేస్తుంది. ఈ సిస్టమ్ ఆధారంగా బ్యాంకులు, సంస్థలు త్వరగా నిర్ణయాలు తీసుకోగలుగుతాయి. "జాతీయ హ్యాకథాన్లో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లకు అసలు అవకాశం ఉంటుందా? అనేదే మాకు మొదట్లో సందేహంగా అనిపించింది. కానీ ఫైనల్ డెమో జరిగే సమయానికి ఇండస్ట్రీ మెంటర్లు మా కోడ్ అడగడం మాకు చాలా చూడాలని కాన్ఫిడెన్స్ ఇచ్చింది," అంటున్నారు ఫస్ట్ ఇయర్ విద్యార్థి వేగా దర్శి.

# భారీ స్కోర్ దిశగా భారత్.. రెండోరోజు లంచ్ సమయానికి స్కోర్ 454/7

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా భారీ స్కోర్ దిశగా సాగుతున్నది. రెండోరోజు తొలి సెషన్‌లో నాలుగు వికెట్లు నష్టపోయింది. లంచ్ బ్రేక్ సమయానికి భారత్ ఏడు వికెట్ల నష్టానికి 454 పరుగులు చేసింది. ప్రస్తుతం రవీంద్ర జడేజా రెండు పరుగులతో క్రీజులో ఉన్నాడు. తొలి రోజు మూడు వికెట్ల నష్టానికి 359 పరుగులు చేసిన విషయం తెలిసిందే. రెండోరోజు కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ బ్యాటింగ్ కొనసాగించారు. తొలిరోజు హాఫ్ సెంచరీ చేసిన పంత్.. రెండోరోజు తన కెరియర్‌లో ఏడో సెంచరీ చేశాడు. ఆ తర్వాత షోయబ్ బషీర్ బౌలింగ్‌లో కెప్టెన్ గిల్ అవుటయ్యాడు. దాంతో వీరిద్దరి భాగస్వామ్యానికి తెరపడింది. గిల్ అవుట్ అయ్యాక కరుణ్ నాయర్ సైతం ఎక్కువసేపు క్రీజులో నిలువ లేకపోయాడు. చాలా రోజుల తర్వాత మళ్లీ టీమిండియాలోకి వచ్చిన నాయర్.. ఖాతా తెరువకుండానే పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఆ తర్వాత పంత్ కూడా టంగ్ బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోయాడు. ఆ తర్వాత స్టోక్స్ శార్దుల్ ఠాకూర్‌ను అవుట్ చేశాడు. శర్దూల్ అవుట్ తర్వాత అంపైర్లు లంచ్ బ్రేక్ ప్రకటించారు. ఇప్పటి వరకు భారత బ్యాట్స్‌మన్‌లలో జైస్వాల్ (101), కేఎల్ రాహుల్ (42), శుభ్‌మన్ గిల్ (147), రిషబ్



పంత్ (134) పరుగులు చేయగా.. సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ ఇద్దరూ డకౌట్ అయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్‌కు నాలుగు వికెట్లు దక్కగా.. బ్రైడన్ కార్సే, జోష్ టంగ్, షోయబ్ బషీర్‌కు తలో వికెట్ దక్కింది.

## ఎనిమిదేళ్ల తర్వాత ఛాన్స్.. కట్ చేస్తే!

# రీఎంట్రీ మ్యాచ్‌లో డకౌట్



టీమిండియా వెటరన్ ఆటగాడు కరుణ్ నాయర్ తన రీ ఎంట్రీలో తీవ్రనిరాశపరిచాడు. ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత భారత జట్టులోకి తిరిగొచ్చిన.. కరుణ్ నాయర్‌కు తన లభించిన అవకాశాన్నిసద్వినియోగం చేసుకోలేకపోయాడు. లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో కరుణ్ డకౌటయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నాయర్ నాలుగు బంతులు ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో ఓలీ పోప్ సంచలన క్యాచ్ అందుకోవడంతో నాయర్ డకౌట్ అవ్వాల్సి వచ్చింది. అంతకుముందు అరంగేట్ర ఆటగాడు సాయిసుదర్శన్ కూడా తన ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు.

# స్పోర్ట్స్

## యశస్వీ జోరుకు బ్రాడ్‌మన్ రికార్డు బద్ధలు.. ధోనీని వెనక్కినెట్టిన పంత్..!



ఇంగ్లండ్ పర్యటనలో రెచ్చిపోయి ఆడుతున్న భారత యువ క్రికెటర్లు రికార్డులు బద్దలు కొడుతున్నారు. హెడింగ్లే టెస్టులో శతకంతో విజృంభించిన యశస్వీ జైస్వాల్ తన బ్యాట్ పవర్ చూపిస్తూ మరోసారి ఇంగ్లండ్‌పై తన ఆధిపత్యాన్ని చెలాయించాడు. ఈ ఏడాది ఆరంభంలో ఆ జట్టుపై విశాఖ టెస్టులోడబుల్ సెంచరీ బాదిన అతడు.. ఈసారి వాళ్ల గడ్డపైనే వంద కొట్టి లెజెండ్ సర్ డాన్ బ్రాడ్‌మన్ రికార్డును బ్రేక్ చేశాడు. ఇదే మ్యాచ్‌లోఅర్ధశతకంతో చెలరేగిన వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీని వెనక్కి నెట్టేశాడు. తొలి రోజు నాటౌట్‌గా నిలిచిన అతడు సేనా దేశాల(దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా)పై అత్యధిక సగటుతో మహీ రికార్డు బద్దులు కొట్టాడు. సీనియర్ల వీడ్కోలుతో నవశకం మొదలైన ఇంగ్లండ్ పర్యటనలో యశస్వీ జైస్వాల్ తన ఫుట్‌వర్క్, టెక్నిక్‌తో క్రీజులో పాతుకుపోయాడు. తొలి ఇన్నింగ్స్‌ల్లో 101 రన్స్ బాదిన ఈ యంగ్‌స్టర్ స్టోక్స్ సేనపై10 ఇన్నింగ్స్‌లో 813 పరుగులు సాధించాడు. ప్రస్తుతానికి అతడి సగటు 90.33 గా ఉంది. తద్వారా అత్యధిక సగటుతో ఆసీస్ దిగ్గజాన్ని దాటేశాడు యశస్వీ. 63 ఇన్నింగ్స్‌ల్లో ఇంగ్లండ్‌పై 5,028 రన్స్ చేసిన బ్రాడ్‌మన్ సగటు 89.78 మాత్రమే. దాంతో, ఇంగ్లండ్‌పై అత్యుత్తమ సగటు కలిగిన బ్యాటర్‌గా యశస్వీ సరికొత్త రికార్డు లిఖించాడు. లంచ్ తర్వాత యశస్వీ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ తనమార్క్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(127 నాటౌట్) సెంచరీ కొట్టాక రెచ్చిపోయిన పంత్.. వోక్స్, టంగ్ ఓవర్లలో బౌండరీలతో విజృంభించాడు. ఆట ముగిసే సరికి 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన ఈ డాషింగ్ బ్యాటర్ సేనా దేశాలపై 38.80 సగటు నమోదు చేశాడు. విదేశీ పిచ్‌లపై చెలరేగిపోయే పంత్.. ఈ దేశాలపై 27 మ్యాచుల్లో నాలుగు సెంచరీలు, ఆరు అర్ధ శతకాలు సాధించాడు. హెడింగ్లేలో గిల్, యశస్వీ సెంచరీలు.. పంత్ ఫిఫ్టీతో తొలిరోజే 359 పరుగులు చేసింది టీమిండియా. ఈమైదానంలో 2002లో చివరిసారి గెలుపొందిన భారత జట్టు పటిష్ఠ స్థితిలో నిలిచింది. రెండోరోజు కూడా గిల్, పంత్, నాయర్ దంచేస్తే మ్యాచ్‌పై పట్టుబిగించడం ఖాయం.



# ఆసక్తిరంగా “స:కుటుంబానాం” టీజర్

ఈ మధ్యకాలంలో కంటెంట్ ఉన్న సినిమాలు ఏ రేంజ్ లో ప్రేక్షకులని ఆకట్టుకుంటున్నాయో చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కూడా అలాంటి కోవలోకే వెళ్తుంది అని చెప్పచ్చు. ఫ్యామిలీ మ్యాన్ అనిపించుకుంటున్న కథానాయకుడు ఫ్యామిలీనీ హేట్ చేస్తూ కనిపించిన ఈ టీజర్ తో కథ తాలూకు కొత్తదనం చెప్పకనే చెప్పారు దర్శక రచయిత ఉదయ్ శర్మ. మణిశర్మ సంగీతం అందించిన ఈ సరికొత్త కుటుంబ కథా చిత్రంలో రాజేంద్రప్రసాద్, రామ్ కిరణ్, మేఘా ఆకాష్, బ్రహ్మానందం, సత్య, గిరి, భద్రం ముఖ్య తారాగణంగా.. ప్రేక్షకులని అలరించబోతున్నారు. ఈ చిత్ర టీజర్ విషయానికి వస్తే ఒక పక్క నుండి అర్జున్ రెడ్డి లాంటి వైబ్స్ కనిపిస్తూనే మరోపక్క కుటుంబ సమేతంగా చూసే చిత్రం అని అర్థమవుతుంది. టీజర్ లోని ప్రతి డైలాగ్, విజువల్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. అలాగే సత్య, బ్రహ్మానందం గారి హాస్యం చిత్రంలో బాగా పండుతుందని అనిపిస్తుంది. మేఘా ఆకాష్ మంచి క్యారెక్టర్ ప్లే చేసినట్లు అర్థమవుతుంది. రామ్ కిరణ్ ఈ చిత్రం ద్వారా ఇండస్ట్రీలో ఒక మార్క్ సృష్టిస్తారు నడిపించేలా తన ప్రెసెన్స్ %ఉ% పర్ఫార్మెన్స్ కనిపిస్తుంది. కుటుంబం విషయాలలో హీరో ఉద్దేశం అందరిలా సహజంగా ప్రేమగా కాకుండా కాస్త కొత్తగా ఉంటుందని ఈ చిత్ర టీజర్ అనిపిస్తుంది. టీజర్ లోని సంగీతం చాలా బాగుంది.

# నా కూతురి జోలికి వస్తే అస్సలు ఊరుకోను..

## కారుతో తొక్కించేస్తానంటూ కాజోల్ వార్నింగ్

అలనాటి అందాల ముద్దుగుమ్మ కాజోల్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఎన్నో సినిమాలలో, కమర్షియల్ యాడ్స్ లో నటించి ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. ఈమెకు బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ లో కూడా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఈ మధ్య కాజోల్ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. ప్రపంచంలోనే అత్యంత విస్తీర్ణం కలిగిన ఫిల్మ్ స్టూడియోగా గిన్నిస్ బుక్ అవార్డును అందుకున్న రామోజీ ఫిల్మ్ స్టూడియో లో తనకు నెగిటివ్ వైబ్స్ వచ్చాయని, అక్కడ దెయ్యాలు ఉన్నాయన్నట్లు రీసెంట్ గా చెప్పుకొచ్చింది. కొన్ని ప్రదేశాలు చాలా భయపెడతాయి, వెంటనే ఆ ప్రదేశం నుంచి బయటకు వచ్చేసి ఆ తరువాత ఎప్పుడు అక్కడకు వెళ్లాలనిపించదు. అందులో ఒకటి హైదరాబాద్ లో ఉన్న రామోజీ ఫిల్మ్ స్టూడియో అని కాజోల్ కామెంట్ చేసింది. దీనిపై నెట్టింట పలు రకాల కామెంట్స్ చేశారు. ఇక ఇదిలా ఉంటే తన కూతురిని ట్రోల్స్ చేసే వారికి తాజాగా సీరియస్ వార్నింగ్ ఇచ్చింది కాజోల్. నా కూతుర్ని విమర్శించే వాళ్ళు ఎవరూ కూడా నా కారు ముందుకు రావద్దు. ఒకవేళ వచ్చారే అనుకోండి.. నా కారుతో మిమ్మల్ని ఢీ కొట్టి మీ శరీరంపై నుండి నా కారుని పోనిస్తాను. సోషల్ మీడియాలో వెయ్యి మెసేజ్‌లు వస్తే అందులో 999 కామెంట్స్ తను అందంగా ఉంది, అమేజింగ్, ఇలాంటి కామెంట్స్ ఉంటాయి. కాని ఏదో ఒక్క కామెంట్ మాత్రం బ్యాడ్‌గా ఉంటుంది. అలా చెత్త వాగుడు వాగేవారు ఎందుకున్నారో అర్థం కాదు. అయినా నేను మంచి గురించే ఎక్కువగా పట్టించుకుంటాను. చెడుని లెక్క చేయను అని ఘాటు కామెంట్స్ చేసింది. కాగా, కాజోల్ బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ని 1999 లో పెళ్లి చేసుకున్నారు. 2003లో వీరికి కూతురు నైసా జన్మించింది. 2010లో కుమారుడు యుగ్ పుట్టాడు. ప్రస్తుతం తన ఫ్యామిలీకి సమయం కేటాయిస్తూనే అడపాదడపా సినిమాలలో నటిస్తూ అలరిస్తుంది.





# కన్నప్పకు దారి దొరికేసింది

ఇంకో వారం రోజుల్లో విడుదల కాబోతున్న కన్నప్ప మంచు విష్ణుకి చాలా ప్రెస్టీజియస్ మూవీ. ప్రమోషన్ల పరంగా తన శక్తివంచన లేకుండా కష్టపడిన వైనం మీడియాలో కనిపిస్తోంది. దుబాయ్ కెళ్ళి మరీ ఈవెంట్ చేయడం ఎంత కమిట్ మెంట్ ఉందో తేటతెల్లం చేస్తోంది. హైదరాబాద్ లో జరగబోయే ప్రీ రిలీజ్ ఈవెంట్ తో దీన్ని పతాక స్థాయికి తీసుకెళ్లే ప్లాన్ లో ఉన్న విష్ణు దానికి ప్రభాస్ ని గెస్టుగా తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉన్నాడు. ఎంతవరకు సఫలీకృతమవుతాడో వేడుక జరిగే రోజే తెలియనుంది. అయితే ఇప్పుడు టాపిక్ ఇది కాదు. కుబేరకొస్తున్న స్పందన కన్నప్పకు కొత్త ఉత్సహాన్ని ఇచ్చేలా ఉంది. ఎందుకంటే గత కొన్ని వారాలుగా థియేటర్ల దగ్గర వాతావరణం చూసి బయ్యర్లు, నిర్మాతలు టెన్షన్ పడ్డారు. ప్రేక్షకులు సినిమాలు చూసే మూడ్ లో లేరని, ఇప్పట్లో మార్పు వచ్చేలా లేదని ఏవేవో విశ్లేషణలు చేసుకున్నారు. కొందరు ఏకంగా రివ్యూలే దెబ్బ కొడుతున్నాయని స్టేట్ మెంట్ ఇచ్చారు. అవన్నీ తప్పని కుబేర నిరూపించింది. రెగ్యులర్ మాస్ సినిమా కాకపోయినా జనం ఆదరిస్తున్న తీరు కళ్ళముందు కనిపిస్తోంది. ఏపీలోని ప్రధాన కేంద్రాల్లో 75 రూపాయల హైక్ ఇచ్చినా హౌస్ ఫుల్స్ పడటమే దానికి నిదర్శనం. పాజిటివ్ టాక్ వస్తే చాలు జనాలు మధ్యాన్నం షోల నుంచే పెరగడం ప్రారంభమవుతుందని ప్రూవ్ చేసింది. జూన్ 27న కన్నప్పకు కావాల్సింది ఇలాంటి టాకే. ప్రభాస్ ఇమేజ్ ఓపెనింగ్స్ తీసుకొచ్చినా తర్వాత లాంగ్ రన్ లో నిలబెట్టాల్సింది మాత్రం మంచు విష్ణునే. అది తెలిసే తన వంతుగా ఆడియన్స్ లోకి ఎక్కువ తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు.

# రావిపూడి స్పీడుని పాఠంగా చదవాల్సిందే



మెగా 157ని దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న తీరు చూసి ఇండస్ట్రీ వర్గాలు ఆశ్చర్యపోతున్నాయి. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసి మూడో దానికి రంగం సిద్ధం చేస్తున్న ఈ మెట్రో స్పీడ్ డైరెక్టర్ అనుకున్న దానికన్నా చాలా ముందుగా గుమ్మడికాయ కొట్టేలా ఉన్నాడు. ఇటీవలే చిరంజీవి, నయనతార, క్యాథరిన్ త్రెస్సా, బుల్లిరాజు తదితరుల మీద కొన్ని ముఖ్యమైన సన్నివేశాలు పూర్తి చేసిన రావిపూడి అసలైన భాగం కోసం రంగం సిద్ధం చేస్తున్నాడు. చిరు, వెంకటేష్ కాంబోలో వచ్చే సీన్లు, ఎపిసోడ్లకు వచ్చే నెల నుంచి శ్రీకారం చుట్టబోతున్నట్టు తెలిసింది. డేట్లు ఫైనలయ్యాయి కానీ బయటికి రాలేదు. అతను తీసేవి కామెడీ కమర్షియల్ ఎంటర్ టైనర్లే కావొచ్చు. కానీ క్వాలిటీ తగ్గకుండా, వేగం మిస్ కాకుండా మైంటైన్ చేస్తున్న స్థిరత్వం ఖచ్చితంగా ఒక పాఠం లాంటిది. ప్యాన్ ఇండియా ట్రాప్ లో పడి సంవత్సరాల తరబడి విలువైన కాలాన్ని వృథా చేస్తున్న కొత్త దర్శకులు తన నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. 2023లో ఒక చిన్న సినిమాతో తొంభై కోట్ల గ్రాసర్ ఖాతాలో వేసుకున్న డెబ్యూ డైరెక్టర్ ఇప్పటిదాకా ఇంకో మూవీ మొదలుపెట్టలేదు. హిందీ రీమేక్ అంటూ టైం వేస్ట్ చేసుకున్నాడు. అంతకు ముందు కరోనా టైంలో జాతీయ అవార్డు సాధించిన కల్ట్ మూవీ తీసిన ఇంకో కుర్ర దర్శకుడు పద్దెనిమిది నెలల తర్వాత మెగా ఫోన్ పట్టుకున్నాడు. ఇంత గ్యాప్ లో చాలా సినిమాల్లో నటుడిగా కనిపించాడు తప్ప డైరెక్టర్ గా ఎలాంటి దూకుడు చూపించలేదు. మొన్నటి ఏడాది ఎమోషనల్ మూవీతో సూపర్ హిట్ కొట్టిన మరో సెన్సిటివ్ దర్శకుడు వేరే టయర్ 1 స్టార్ కోసం రెండేళ్లు ఎదురు చూసి తిరిగి తన డెబ్యూ హీరో దగ్గరికే చేరుకున్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ లిస్టుకు అంతం ఉండదు. అందుకే అనిల్ రావిపూడి టాలీవుడ్ లీగ్ లో చాలా స్పెషల్ గా నిలుస్తున్నాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.